
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 25, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



16లో.. జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




2 లో..

# క్రిప్టో మోసాలు

- ఆగని ఎంఎల్ఎం వ్యాపారాలు
- ముగ్గురు వ్యక్తుల 7 స్టార్ల వ్యాపారం
- రెండు సంవత్సరాల్లో 4 వేల కోట్ల వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- మూడు రోజుల క్రితం విదేశీ టూర్లు
- కేసులు నమోదైనా ఆగని దందా
- చోద్యం చూస్తున్న నిఘా వ్యవస్థ
- ఈ దందాలో ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, నిరుద్యోగులు
- రోడ్డున పడనున్న సామాన్య ప్రజలు



ఇల్లు కుదవపెట్టి భూములు అమ్ముకొని బంగారం కుదువపెట్టి ఇతరుల దగ్గర 5 నుండి 10 శాతం వడ్డీలతో అప్పులు తెచ్చి ఈ వ్యాపారాల్లో పెట్టామని ఒకేసారి యాప్‌లు మూతపడే డబ్బు రాకపోవడంతో ఏమి చేయాలో తెలియడం లేదని డబ్బులు రాకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటూ సంబంధిత బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంతే కాకుండా క్రిప్టో కరెన్సీ పేరుతో ఎంఎల్ఎం మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో యూనిట్ మెటా,యు బీట్ యిన్ అనే యాప్‌లో లక్ష నుండి మొదలుకొని 20,50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టించడంతో పాటు ఇతర వ్యక్తులతో పెట్టుబడులు పెట్టించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

డమ్మీ క్రిప్టో మాయలో పడి నిరుద్యోగులు, సామాన్య ప్రజలు లక్షలలో డబ్బులు పెట్టి మోసపోతున్న సంఘటనలు అనేకంగా ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో 2022 నవంబర్‌లో యూనిటి మెటాతో పాటు మెటా ఫండ్, మ్యాట్రిక్, రెక్సోస్, మెటపోర్స్ అనే తదితర ఎంఎల్ఎం వ్యాపారాలకు సంబంధించిన డమ్మీ క్రిప్టో కరెన్సీ పేరుతో యాప్‌లు రూపొందించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. గత వారం రోజుల క్రితం రెక్సోర్స్ సంస్థ అనేక మందితో లక్షలలో పెట్టుబడులు పెట్టగా కొందరు వ్యక్తులకు డబ్బులు రాకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మేటా ఫండ్ అనే సంస్థలలో అనేకమంది లక్షలలో డబ్బులు పెట్టినట్లు ఆ యాప్ మూతపడడంతో వారి డబ్బులు రావడం లేదని సంబంధిత యాప్ నిర్వాహకుల ఇళ్లలోకి వెళ్లి డబ్బులు కావాలని అడగడంతో రేపు మాపు వస్తాయంటూ యాప్ ప్రారంభం అయితది అంటూ దాటవేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. ఒక్కొక్కరూ ఐదు నుండి 10,15,20 లక్షలపైననే ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టారని వీరితో పాటు అనేకమందిని వీరి వెంట పెట్టుబడులు పెట్టించారని డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతామని రోడ్డున పడే పరిస్థితి వస్తుందని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

- ఏసిపి శ్రీనివాస్ జీ పిలుపు
- పోలీస్ స్టేషన్లలో రక్తదాన శిబిరాలు
- వందల సంఖ్యలో విద్యార్థుల హాజరు
- హుజురాబాద్ డివిజన్‌లో పండుగ వాతావరణం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్లలో ఘనంగా సంస్మరణ దినోత్సవాలు జరుపుకున్నారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో పెద్దఎత్తున ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

16లో..

# నేడే సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ చెల్లింపు



- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కో కార్మికుడికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటన

2 లో..

**గోదారిఖని, ప్రభాతవార్త:**

దీపావళి బోనస్‌గా పిలవబడే పీఎల్ఆర్ఎస్ (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డు స్కీం)బోనస్‌ను శుక్రవారం సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీనికోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లు విడుదల చేయాలని సీఎండీ బలరాంను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం అన్నారు.

# క్రిప్టో మోసాలు

మొదటి పేజి తరువాయి..

ఈ వ్యాపారాల్లో నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పోలీస్ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అనేకమంది, మహిళలు, ఈ యాప్‌లలో పెట్టుబడులు పెట్టిస్తున్నారు. ఇప్పటికీ కొన్ని యాప్‌లు మూతపడ్డ కొన్నిటిపై కేసు నమోదు అయి నిర్వాహకులు జైల్లో ఉన్నప్పటికీ మరికొన్ని యాప్‌లు నిర్వహిస్తూ కమీషన్ ఎక్కువగా వస్తున్నాయని విదేశీ టూర్లు బాలి,యూరప్ తదితర దేశాలలో టూర్లు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు.మూడు రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో 100 కోట్లు వ్యాపారం కాగా సదరు వ్యక్తులను విదేశీ టూర్లకు తీసుకెళ్లినారు.రెండు సంవత్సరాల నుండి కోట్ల వ్యాపారాలు నిర్వహిస్తున్న జిల్లాలో 4 వేల కోట్ల వ్యాపారం నడుస్తున్న ఈ వ్యాపారాలు బ్యాంకుల ద్వారా కాకుండా డాలర్ల రూపంలో నిర్వహించడంతో ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి పన్నులు కట్టకపోవడంతో కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.జగిత్యాల జిల్లాలో ఒక యూనిట్ మెటా,యు బిట్ కాయిన్ యాప్ 4 వేల కోట్ల బిజినెస్ చేశారని జిల్లాలో ముగ్గురు వ్యక్తులు 7 స్టార్‌ల బిజినెస్ చేశారని వీరితో పాటు అనేకమందిని వ్యాపారం చేయించడంతోనే వేలకోట్ల బిజినెస్ అయిందని ఒకేసారి యాప్ మూతపడితే అనేకమంది రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆత్మహత్య చేసుకుంటారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో కోట్లలో వ్యాపారం నడుస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండిపడుతున్నప్పటికీ పోలీస్ వ్యవస్థ నిఘా వ్యవస్థ దృష్టి పెట్టకపోవడం ఎంత వరకు సమంజసం అని పలువురు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ఈ డమ్మీ క్రిప్టో కరెన్సీతో పాటు ఎంఎల్‌ఎం వ్యాపారాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిబంధన ప్రకారం వాటిపై చర్యలు తీసుకోకపోతే సామాన్య ప్రజలు రోడ్డున పడి ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని వెంటనే ఇలాంటి వ్యాపారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**మా దృష్టికి వచ్చిన వాటిపై చర్యలు తీసుకుంటున్నాం**

**వేణుగోపాల్, టౌన్ ఇన్స్పెక్టర్ జగిత్యాల**

ఈ క్రిప్టో కరెన్సీ, ఎం ఎల్ ఎం ప్రోగ్రాం తదితర యాప్లపై మా దృష్టికి వచ్చిన వాటిపై చర్యలు తీసుకుంటున్నామని, మాకు ఫిర్యాదు చేసిన సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయడంలో పాటు వారిని రిమాండ్ తరలిస్తున్నామని ఎవరైనా బాధితులు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.




## నేడే సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ చెల్లింపు

మొదటి పేజి తరువాయి..

శుక్రవారం మద్యాహ్నాం కల్లా దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడు రూ.93,750 అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40 వేల మంది కార్మికులకు వర్తిస్తుంది. జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిణామం, ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కోలిండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి బోనస్ చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం ఆదేశాలు ఇచ్చారు.

### ఈ నెలలో దీపావళి బోనస్‌తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్లు చెల్లింపులు

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లు కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు అందాయి. అలాగే అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేలు చొప్పున చెల్లించారు. పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేలు చొప్పున మరో రూ.90 కోట్లు కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750 లభిస్తాయి. మొత్తం మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్లను కంపెని చెల్లించింది. ఈ విధంగా సగటు సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ శ్రీదర్ పర్సనల్, ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకుఓవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలి....

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవాలయ కార్యనిర్వాహణాధికారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గత నెలలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ, పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావులు దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పనపై సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారని అట్టి సూచనలు మేరకు దేవాలయ అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు చేసి వదిలిన దుస్తులు గోదావరిలో వేయకుండా ప్రత్యేకంగా ప్లాస్టికన డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నుండి వ్యర్థాలు గోదావరిలోకి వదలకుండా చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి నది ఒడ్డున మహిళలు, పురుషులు పుణ్య స్థాన్నాలు ఆచరించెందుకు బట్టలు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వచ్చే సంవత్సరం జరుగనున్న సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తులు వాహనాలు పార్కింగ్ చేయుటకు ప్రయివేటు స్థలాలను గుర్తించి వాహనాలు పార్కింగ్‌కు చర్యలు చేపట్టాలని తెలిపారు. 100 గదుల సత్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన జరుగుతున్నాయని చాలా ప్రాధాన్యత ఉన్న పనులని వేగవంతం చేయాలని సూచించారు. దేవాలయంతో పాటు పరిసరాల్లో ఓమ్ నమోశివాయా శివ నామస్మరణ వినిపించేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులనే ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద భక్తులకు 24 గంటలు సరఫరా అయ్యే జరిగేలా పనులను త్వరగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు గోదావరి






ఘాట్ వద్ద పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన 20 మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కార్యచరణలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గుండం చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయుటకు, సుందరీకరణకు ప్రతి పాదనలు అందించాలని సూచించారు. వ్యర్థాలు తరలింపుకు ప్రత్యేకంగా ట్రాక్టరన ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిరంచ వెళ్లే గోదావరి వంతేనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదనలు తయారు చేపిస్తామన్నారు. అంతకుముందు ఆలయ అభివృద్ధికి ఇంజనీరింగ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన భక్తులు బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ఆలయ కార్యనిర్వహణ అధికారి మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, డిటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త-సుబేదారి:

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో ఏమైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపిడివోలు, ఎంఈవోలు, ఏఈలు రెగ్యూలర్‌గా పాఠశాలలను సందర్శించి విద్యుత్, త్రాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన త్రాగునీటి సరఫరా, విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులు ప్రతి పాఠశాలలో వంద శాతం పూర్తి కావాలన్నారు. అనవసరమైన పనులు కాకుండా ప్రాధాన్యత కలిగిన పనులను చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంద శాతం ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెను ప్రకారం విద్యార్థులకు అందేలా ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలు తెలిజేయాలన్నారు. ఈ



సమావేశంలో డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డీఆర్డివో నాగపద్మజ, సీపిఐ సత్యనారాయణరెడ్డి, ఆర్‌అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, ఎంపిడివోలు పంచాయతీరాజ్ ఏఇలు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ చాతి ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ కేయు క్రాస్ రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఛాతి క్షయ వ్యాదుల ఆసుపత్రిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ విభాగంతో పాటు మేల్, ఫిమేల్ వార్డులు, ఆర్ఐసియూ, బ్రాంకోస్కోపీ రూమ్, సెమినార్ హాల్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించి అందిస్తున్న వైద్య సేవలు, కావాల్సిన సదుపాయాలను గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ సునీత వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనానికి పునరుద్దరణ చర్యలు ఇతర మరమ్మత్తు పనులు చేయించాలని పలు సదుపాయాలు కల్పించాలని వైద్యులు సిబ్బందిని కోరగా ఆసుపత్రి అభివృద్ధిని కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదంతో మనస్థాపానికి గుర్రై సింగరేణి కార్మికుని ఆత్మహత్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



కష్టపడి కొనుగోలు చేసిన భూమి వివాదంలో ఉండటం, అయిన అప్పులతో మనస్థాపానికి గుర్రై గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన సింగరేణి కార్మికుడు మాదంశెట్టి నర్సయ్య (58) విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి ఓసిపి 3లో డంపర్ ఆపరేటర్‌గా పని చేస్తూ విఠల్ నగర్‌లోని సింగరేణి క్వార్టర్‌లో నివాసముండే నర్సయ్య 7 సంవత్సరాల క్రితం కరీంనగర్ బైపాస్‌లో భూమి కొనుగోలు చేశాడు. అయితే భూమి కొనుగోలు సమయంలో అప్పుడు చేశాడు. ఇదే సమ యంలో ఆ భూమిపై వివాదం నెలకొంది. దీంతో కోర్టుల చుట్టూ తిరుగు తున్నాడు. అప్పుల భారం, స్థలం వివాదంతో మనస్థాపానికి గురైన నర్సయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో బుధవారం విషం సేవించాడు. దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా గురువారం మృతి చెందాడు. మృతునికి భార్య శోభ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు రాకేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.

# వంగపల్లిలో హృదయ విషాద ఘటన

### - ఆర్టీసీ బస్సులో అంకిళ్ల కవిత అకాల మరణం

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో గురువారం హృదయ విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న మహిళ అంకిళ్ళ కవిత (36) ఆర్టీసీ బస్సులో మృతి చెందింది. కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన అంకిళ్ళ కవిత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా ఆమె భర్త ఆమెను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. ఇంటికి తిరిగి ఆర్టీసీ బస్సులో వస్తున్న క్రమంలో బస్సులోనే కవిత ప్రాణాలు వదిలింది. గ్రామానికి రాగానే భార్య లేపడంతో ఎంతకి లేవకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించుకోని భర్త కన్నీటి పర్యంతమయ్యాడు. దళితులైన్నప్పటికి దళిత బంధు రాలేదని కనీసం నిలువ నీడ లేక పూట గడవని దయనీమ స్థితిలో కుటుంబం ఉందని, మృతురాలికి భర్తతో పాటు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్థులు తెలిపారు. ఈ కష్టసమయంలో దు:ఖంలో ఉన్న మృతురాలి కుటుంబానికి ఆదరణ, సహయం చాలా అవసరం...

### - మృతురాలి దహన సంస్కారాలకై ప్రణవ్ ఆర్థిక సహాయం....



అంకిళ్ళ కవిత ఆకస్మిక మృతి తో ఆమె కుటుంబానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సానుభూతి తెలిపి ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతురాలి దాహన సంస్కారాల కోసం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వంగపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల చేత వారి కుటుంబానికి అందజేశారు.

# 21వ అఖిల భారత పశుగణన

### - పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



21వ అఖిల భారత పశుగణన-తెలంగాణ కార్యక్రమంలో భాగంగా గురువారం జగిత్యాలలోని నూతన కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ 21వ అఖిల భారత పశుగణన-తెలంగాణ గోడపత్రికని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుగణన అనగా పశువులు,గేదెలు, గొర్రెలు,మేకలు,పందులు,మరిన్నింటితో సహా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని పశువులు,కోళ్ల సంఖ్యను గణన లెక్కిస్తుందన్నారు.ఇది పశువుల వయస్సు,లింగం,జాతికి సంబందించిన డేటాను కూడా సేకరిస్తుందన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ తమ క్షేత్రస్థాయి సిబ్బంది సహాయంతో గణనను నిర్వహించాలని ప్రతి ఇల్లు,సంస్థ,సంస్థలో పశువులు పౌల్ట్రీని లెక్కించడానికి నిమగ్నమై ఉండాలన్నారు.287 రెవెన్యూ గ్రామాలతో పాటు 134 పట్టణ వార్డులను కవర్ చేయడానికి 115 మంది ఎన్యూమరేటర్లను గుర్తించామన్నారు.దీని కోసం ఆ మండలానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లకు బాద్యతలు అప్పగిస్తామన్నారు.జిల్లాస్థాయి దీనిని జిల్లా నోడల్ అధికారి పర్యవేక్షిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎస్ఎల్ మనోహర్,జిల్లా ఉప పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్,మండల అభివృద్ధి అధికారులు,పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

వేములవాడ, ప్రభాతవార్త.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్గేటషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి విద్యార్థులకు పోలీసు శాఖలో అమలవుతున్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం, రిసెప్షన్ విధులు, ఫింగల్ ప్రింట్, బ్లూకోల్ట్, డయల్ 100, షీ టీం, భరోసా సెంటర్, గంజాయి కిట్ పని తీరు, పోలీసు శాఖలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి

### - ఐటి మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన రైన్లాండ్ ప్రతినిదులు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణలో పెట్టుబడులతో పాటు వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీ లోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనభరి ్చందని రాష్ట్ర ఐటీ పరి శ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో రైన్లాండ్ కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ఆ రాష్ట్ర ఆర్థిక, రరవాణ, వ్యవసాయ,వినికల్చర్‌మంత్రి డానియేల్‌ష్మిట్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో చైన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకిలా కూప్లెర్, హైదదరాబాద్ కాన్సుల్ అమిత్‌దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు,ఫార్మా ఉత్పత్తి,, బయోటెక్నాలజీ,వాక్సిన్‌లు, ప్యాకేజింగ్,పౌల్ట్రి, వ్యవసాయం, ఆటోమెబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో బాగస్వాములు కావటంతో పాటు పెట్టుబడులు పెట్టే అవకాశంపై చర్చించారు. అదేవిధంగా సులభతర వాణిజ్యవిభాగం తక్షణ అనుమతులు జారీలో తెలంగాణ అగ్రగామిగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు ప్రతినిధి బృందానికి వివరించారు. నూతన అవిష్కరణలు, ఆధునినిక తయారీ పరిశోధనలు ప్రోత్సహించే ప్రపంచస్థాయి వ్యవస్థను నిర్మించటంపై రాష్ట్రం దృష్టిపెట్టిందన్నారు. రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించటం ద్వార పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషిచేస్తే బాగుంటుందని సూచించారు.లైఫ్ సైస్సెస్ ఫార్మా పెట్టుబడులకు తెలంగాణ ప్రపంచస్థాయి గమ్యస్థానంగా నిలుస్తుందన్నారు. నైపుణ్యం కల్గిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నతమైన మౌళిక సదుపాయాలతో పరిశ్రమల దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగగే బయో ఏషియా 2025 హజరు కావాలని రైన్లాండ్ ప్రతినిధి బృందాన్ని మం త్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఈసమావేశంలో టిజిఐఐసీ ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి రా ష్ట్ర లైఫ్ సైస్సెస్ విబాగం సీఈవో నాగప్పన్ తదితరులు పాల్గొనా ్నరు.

## నేరాలు-దారుణాలు

# రెండు ఇండ్లలో చోరి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని రెండు ఇండ్లలో గురువారం రాత్రి చోరి జరిగింది. గ్రామానికి చెందిన పాతూరి మల్లారెడ్డి, పోశవేణి లక్ష్మిలు ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులకొట్టారు. పాతూరి మల్లారెడ్డి ఇంటిలో సామాగ్రిని చిందవందర చేయగా, పోశవేణి లక్ష్మి ఇంట్లోని బీరువా తాళం పగులకొట్టి అందులోని అర్ధతులం బంగారం, 15తులాల వెండి పట్టగోలుసులు అపహరించుకవెళ్లినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

# సింగరేణి ఉద్యోగి కళ్లు సజీవం

### - విషాదంలోనూ మృతుని నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

### - అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఉద్యోగి గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన మాదం శెట్టి నర్సయ్య (57) మరణంలోనూ ఇద్దరికి చూపును ప్రసాదించారు. ఓసిపి 3లో ఆపరేటర్‌గా పని చేస్తున్న నర్సయ్య గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి పెద్దను కోల్పోయిన దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి నేత్రదానంపనై అవగాహన కల్పించారు. నర్సయ్య నేత్రాలు దానం చేసి ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించాలని కుటుంబ సభ్యులను కోరారు. దీంతో స్పందించిన మృతుని భార్య శోభ, కుమారుడు రాకేష్, కూతురు, అల్లుడు రవళి శ్రీనివాస్ నర్సయ్య నేత్రాలను దానం చేసేందుకు ఒప్పుకున్నారు. ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ ఆసుపత్రి సీనియర్ టెక్నిషియన్ సతీస్ ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌కు తరలించారు. పుట్టెడు దుఃఖంలోనూ మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్, ప్రతినిధి రఘుపతి గౌడ్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి తదితరులు అభినందించారు.

# బెహరాన్‌లో వేంపేట వాసి ఆత్మహత్య

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన మారంపల్లి సుధీర్ అనే వ్యక్తి బెహరన్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా.. గురువారం కుటుంబ సభ్యులకు మిత్రులకు సమాచారం అందించారు. సుధీర్ బతుకుదేరువు కోసం రెండున్నర సంవత్సరాల నుండి బెహరన్ వలస పోయి జీవిస్తున్నాడు. ఇతనికి అప్పుల బాధలు ఎక్కువ అవ్వడంతో బుధవారం రాత్రి రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. మృతునికి చిన్న వయస్సుగల ముగ్గురు ఆడపిల్లలు ఉండగా.. వీరి కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి పరామర్శించి, మృతదేహాన్ని తొందరగా స్వగ్రామం వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకొని పోయి కృషి చేస్తామని, అదే విధంగా కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి: బాధితుడు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం తిప్పనపేట గ్రామంలోని ఓ సర్వే నెంబర్‌లోని 9 గుంటల భూమిని ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించి చదును చేస్తున్నాడని 1వ వార్డు కౌన్సిలర్ అనిల్ ఆరోపించారు.ఈ భూమి తమకు వారసత్వం ద్వారా వచ్చిందని తమ దగ్గర పట్టా ఉందని తెలిపారు.మీరెలా చదును చేస్తారని వ్యక్తిని కోరగా తమపై కర్రతో దాడి చేశారన్నారు.ఇట్టి భూమి వారసత్వంగా వచ్చిందని తమ డాక్యుమెంట్లను చూసి న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండ

### కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త



అనారోగ్య సమస్యల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి ప్రజలకు సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని జిఎస్. గార్డెన్స్ లో కోరుట్ల నియోజకవర్గ స్థాయిలోని నాలుగు మండలాలకు చెందిన లబ్దిదారులకు రూ. 28లక్షల 4వేల విలువ గల 72 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆస ్పత్రిల్లో అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, అంతడుపుల పుష్పనర్సయ్య, బోరిగం రాజు, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, మెట్‌పల్లి అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు అన్నం అనీల్, మహిపాల్‌రెడ్డి, మచ్చ కవిత, వెంకటేష్, సత్యనారాయణ, గడ్డమీది పవన్, నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, సంగ లింగం, మ్యాకల నర్సయ్య, సత్యనారాయణ, రంజిత్, అక్బర్, సోగ్రాభీ, విజయ్, రూపలత, అశోక్, అమరేందర్, నరేష్, లక్ష్మణ్, వాసిద్, నర్సయ్య, ఆయూబ్, కరుణాకర్, నరేష్‌లతో పాటూ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని పొరుమల్ల, కట్లకుంట, మేడిపల్లి, కొండాపూర్, దమ్మన్నపేట్, కల్వకోట తదితర పాఠశాలలను టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి, సమస్యలను సేకరించడంతో పాటూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోగ రమేష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడానికి ప్రతి తరగతికి ఉపాధ్యాయున్ని నియమించాలని, పాఠశాలల్లో మౌళిక వసతుల క ల్పన, అభివృద్ధి కొరకు బడ్జెట్లో కనీసం 15శాతం నిధులు కేటాయించాలన్నారు. ఉపాధ్యాయ ఎమె ్మల్సీ ఎన్నికల్లో ఓటు హక్కులేని ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండి రాజయ్య, నారాయణ, మనోహార్, రవీందర్, ఉపాధ్యా యులు తదితరులు

## గడి పాఠశాలను తనిఖీ చేసిన సీయంఓ మహేష్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని గడి ప్రాథమిక ఎస్సారెస్పీ క్యాంప్ పాఠశాలను కమ్యూనిటివ్ మొబైలేజేషన్ అధికారి మహేష్ తనిఖీ చేశారు. స్కూల్ అసెంబ్లీలో జరిగే యాక్టివిటీస్, పేపర్ న్యూస్, పద్యాలు, భావం, జీకే, సూక్తి, పొడుపు కథలు, చిన్న పిల్లలు చెప్పడం అభినందనీయమని, త్వరలో జరుగుబోయే ఎన్ఏఎస్ నాస్ పరీక్షలపై దృష్టి పెట్టాలని, టీయాల్‌యంను రెగ్యూలర్‌గా వాడాలని, ఫార్మటివ్ అసెస్మెంట్ పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారో పరిశీలించారు. సీయం బ్రేక్ ఫాస్ట్ ను పరిశీలించి అందరికీ పూరీలు ఇన్‌టైంలో లోపల పెట్టడం చాలా అభినందనీయమని, మధ్యాహ్నం భోజనంను తనిఖీ చేసి ఫ్రీడమ్ నూనె వాడాలని, శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయులు డైరీలను రెగ్యూలర్, ఈ రెగ్యూలర్ విద్యార్థుల రిజిస్టర్ రెగ్యూలర్‌గా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూనవత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్, సురేఖ, ధనలక్ష్మీ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని గోవిందరావుపేట గ్రామానికి చెందిన భూక్య సాయి కుమార్‌కు 25వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు కాగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా లబ్ధిదారులకు గురువారం చెక్కు అందజేశారు. చెక్కును మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు లబ్ధిదారుని పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య తిరుపతి నాయక్, భూక్య మదన్, శ్రీనివాస్, గుగ్లోత్ చేత్రు నాయక్, బాన్సిలాల్ తిరుపతి తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలని గొల్లపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 27న జరిగే ఎమ్మార్పీఎస్ సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని కావున సమావేశానికి గొల్లపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ ఉపకులాలు, ఉద్యోగస్తులు, మేధావులు, యువకులు, అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగాధర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్, ఉపాధ్యాక్షులు ముల్కాల శ్రీనివాస్, బోనగిరి కిషన్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఒరగంటి జాన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెవులమద్ది హనుమండ్లు, ఎంఎస్పీ ప్రధాన కార్యదర్శి చందోళి చంద్రన్న, తిరుమలపురం నరేష్, సుద్దాల శేఖర్, చెవులమద్ది వినోద్, విక్రమ్, జేరిపోతుల నరేష్, టిఎస్ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, తూర్పాటి అంజి, చిర్ర లక్ష్మణ్, ఇస్రాజ్‌పల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా బుధ వారంపేట గ్రామానికి సంబంధించిన సింగరేణి భూసేకరణ మరియు ధరణి సమస్యలపై సమావేశం నిర్వహించారు. మీసేవ ద్వార జారిచేయు దృవీకరణ పత్రాలు, జాతీయ రహదారులు, ఇతర సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాంచందర్ రావు, కార్యాలయ సిబంబది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కేరళ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పోలీసు స్టేషన్‌ను కలియ తిరిగి పోలీసుల విధులు, నిర్వాహణలు, నేరాల నమోదు, తుపాకుల పనితీరు ఎస్సైను శ్రీకాంత్‌ను అడుడగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ బారీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండి విద్యను అభ్యసించాలని, అవసరానికి మించి చరవాణిని వాడకూడదన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యనభ్య సించాలని, పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ ఎం. గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, శ్రీనివాస్, మొయిజొద్దీన్, సుబ్రమణ్యం, ప్రణీత్, సాయికృష్ణ, స్వరూప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల తనిఖీలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు టిఫిన్స్, బిర్యానీ సెంటర్స్, స్వీట్‌హౌస్‌లపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీన పరుచుకొని, వాళ్లు వినియోగించే నూనె పాత్రలు పరిశుభ్రంగా ఉండకపోవడాన్ని గుర్తించి రూ. 12వేల 5వందల జరిమానా విధించారు. అనంతరం కమీషనర్ తిరుపతి మాట్లాడుతూ దుకాణదారులంతా ట్రేడ్ లైసెన్సలు తీసుకోవాలని, లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటూ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార క్రమంలో సానిటరీ ఇన్సపెక్టర్ బాలె అశోక్, జగదీశ్వర్, జవాన్లు చిట్యాల రమేష్, రాజ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అనంతరం బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎంపి అరవింద్ ప్రత్యేక చొరువ చూపాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామ పరిధిలోని అనంతరం బ్రిడ్జి పనులు త్వరగాపూర్తి చేయాలని గురువారం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దూడ మహిపాల్ కోరారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ జగిత్యాల నుండి ధర్మపురి వరకు నేషనల్ హైవే ప్రధాన రహదారిగా కావడం త్వరగా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాల సమయంలో ఈ రోడ్డు వరదతో బ్రిడ్జి మొత్తం మునిగిపోవడం జరుగుతుండన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు, తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నారు. ఈ బ్రిడ్జి విషయమై గతంలో ఎంపి అరవింద్‌కి లేఖ రాశానన్నారు. రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ తాత్కాలిక రోడ్డు చిన్నగా ఉండడంతో పక్కన లైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నామన్నారు. తాత్కాలికంగా అక్కడ లైట్లు ఏర్పాటు చేసి




పనులు త్వరగా పూర్తి చేయాలని దూడ మహిపాల్ కోరారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి : ఎంపిడివో రమాదేవి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



మహిళాశక్తి ద్వారా మహిళల వారి కుటుంబాలను ఆసరాగా నిలబడి ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకొని ముందుకు వెళ్లాలని జగిత్యాల మండలం పరిషత్ అభివృద్ధి అధికారి రమాదేవి అన్నారు. జగిత్యాల మండల కేంద్రంలో రూరల్, అర్బన్ మండలాల మండల మహిళా సమాఖ్య సమావేశానికి హాజరవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రెండు మండలాల్లో మహిళా శక్తి కార్యక్రాలను మహిళలు చక్కగా అమలు చేస్తున్నారని ఇదే స్ఫూర్తితో మండల టార్గెట్‌ని పూర్తి చేయాలని అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఏదేని గ్రామంలో ఒక గోదాం లాంటిది ఉంటే ఆ గ్రామంలో గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను నెలకొల్పడం జరుగుతుందని దీని ద్వారా కొందరికి ఉపాధి లభించే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని షెడ్ లేదా రూమ్ ఫ్యాడి క్లీనర్ టాబ్ తేమా యంత్రాలు కరెంటు సప్లయ్ త్రాగునీరు ఇతర ఏర్పాట్లను పూర్తి చేయాలని కొనుగోళ్లు సాఫీగా జరిగేలా సిబ్బంది వివో సభ్యులు చూడాలని అన్నారు. ఈ సందర్బంగా మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాల అధ్యక్షురాళ్లకు ఐరీస్ యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఎపియంవి. గంగాధర్, సిసిలు గంగారాం, రవీంధర్, సాగర్, శ్రీనివాన్, మరియు, రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ, అర్బన్ మండల సమాఖ్య అధ్యక్షురాలు దేశవేని గంగాభవాని, సభ్యులు ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మనస్సు చాటుకున్న డ్రైవర్ కండెక్టర్

### -మర్చిపోయిన పర్సును తిరిగి అప్పగించిన వైనం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో తుంగూర్ గ్రామానికి చెందిన మహిళా మర్చిపోయిన పర్సును డ్రైవర్, కండక్టర్ భద్రంగా వారికి చేర్చారు. బుధవారం రోజు రాత్రి నైట్ ఆల్ టు కడెం బస్సులో తుంగూర్‌కు చెందిన రజిత అనే మహిళ బస్సులో దిగే క్రమంలో పర్సు మర్చిపోయి దిగిపోగా డ్రైవర్ కృష్ణ ,కండక్టర్‌గా ఇద్దరు రాత్రి భద్రపరుచుకొని ఉదయం తుంగూర్‌లో కార్గో సెంటర్‌లో మహిళా బంధువులకు అందజేశారు. దాదాపుగా 8 వేల విలువగల వస్తువులను డబ్బును తిరిగి అప్పగించిన ఆర్టీసి బస్సు డ్రైవర్, కండక్టర్‌కు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. మంచి పనిచేసేవారు ఇతరుల సొమ్మును ఆశించని వారు ఇంకా ఈ సమాజంలో ఉన్నారని మన కండక్టర్, డ్రైవర్ చూపిన ఉదారతే నిదర్శనమని గ్రామస్తులంతా కొనియాడారు. ఇలాంటి వారు ఈ సమాజంలో ఎంతో ముఖ్యం అని అభినందించారు.

## ఎన్‌పిడిసిఎల్ జిల్లా డివిజనల్ ఇంజనీర్‌గా గోపికృష్ణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఎన్‌పిడిసిఎల్ జగిత్యాల జిల్లా డివిజనల్ ఇంజనీర్‌గా గోపికృష్ణ గురువారం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు రాంజీనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 327 ఉనియన్ ఐఎన్‌టియుసి రాష్ట్ర సభ్యులు ఎన్.బాలు డివిజనల్ కార్యదర్శి కె.రాజమల్లు, రవీంధర్, రఘువీర రెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## నృసింహుడిని దర్శించుకున్న నైమిశారణ్య పీఠాధిపతి

ధర్మపురి,ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని నైమిశారణ్య పీఠాధిపతి శ్రీబాల బ్రహ్మానంద సరస్వతి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా అర్చకులు, అధికారులు పీఠాధిపతికి మొదటగా పూర్ణకుంభ స్వాగతంతో ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి పోటీలో తుంగూర్ విద్యార్థుల ప్రతిభ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన విద్యా ర్థులు ఇటీవల జరిగిన ఎస్‌జి ఎఫ్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎన్నికైనట్లు పిఈటి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే కంది రిశ్వంత్ అండర్ 17 ఇయర్స్ బాలుర విభాగం కబడ్డీలో అండర్ 14 బాలుర వాలీబాల్ విభాగంలో బెత్లపు రిషి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి త్వరలో జరగబోయే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు ఈనెల చివరిలో సిరిసిల్లలో మరి కొడిమ్యాలలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని లక్ష్మణ్ పిడి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఎంఈవో నాగభూషణం అభినందించారు.

## వివాహ వేడుకకు హాజరైన దావ వసంత

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామ మాజీ ఉపసర్పంచ్ నోముల శేఖర్‌రెడ్డి సోదరుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.

# జగిత్యాల వార్త

## నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయి ఐడీ కేటాయించాలి

### -పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పిఆర్టీయుటిఎస్ జగి త్యాల జిల్లాశాఖ అ ధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు బోయినపల్లి ఆనం దరావు, యాళ్ల అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల ట్రెజరీ అధికారిణి (డిటివో) సోఫియా మేడం ను కలిసి నూతనంగా 2024 డిఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు ఈ నెల 10వ తేది నుండి ఎంప్లాయ్ ఐడిలను కేటాయించాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## బిడి కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బిడి కార్మికుల ఎఐటియుసి అనుబంధ సంఘం మహాసభ ఈనెల 26వ తేదిన జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో జరుగుతుందని ఇట్టి సభను జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకులు శ్రీగాధ దేవదాసు మనుగురి హనుమంతు, వెన్న మహేష్ కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది లక్షల మంది బిడి కార్మికులు ఉన్నారని ఇందులో జగిత్యాల జిల్లాలో దాదాపు లక్ష మంది బిడి కార్మికులు ఉంటారని వారు చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మహాసభలో బిడి కార్మికులు పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ దృష్టికి తీసుకువచ్చి చర్చలో పాల్గొని ఒక కార్మిక వర్గ ప్రజా సంఘం నిర్మాణానికి పునాదులు వేయాలని ఈ కార్మికుల వారి కుటుంబంల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఉండాలని కోరుకుంటున్నామని కావున కార్మికులు రోలర్స్, ప్యాకర్స్, క్లార్క్, శేఖర్, బట్టివాల తదితర కార్మికులందరూ పాల్గొని నూతన శకానికి నాంది పలకాలని కోరారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్(పిడి) గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా గొల్లపల్లి పశు వైద్యశాల డాక్టర్ రవీంధర్ మాట్లాడుతూ 300 గోజాతి, గేదె జాతి పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. మూడు నెలల పైబడిన పశువులన్నటికీ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధుమోహన్‌రావు, సంధ్య, రవీంధర్, నర్సయ్య, అజీజ్ రమేష్, పాల్గొన్నారు.



# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మిక కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్ల పాటు అధికారంలోకి ఉండి గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నాడు. ఎంతో మంది గల్ఫ్ కార్మికులు విదేశాల్లో గత పది సంవత్సరాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత పది సంవత్సరాల్లో ఎంతో మంది గల్ఫ్ కార్మికులు ఇక్కడి నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోయారని, అయినప్పటికీ వాటిపైన గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఈ సందర్భంగా ముందడుగు వేసిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# న్యాయవాదులకు పూర్తి సహకారం ఉంటుంది

**- సీనియర్ సివిల్ జడ్జీ నాగేశ్వర్ రావు**

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

బార్ అండ్ బెంచ్ స్నేహ పూర్విక సంబంధాల్ని కొనసాగిస్తామని, న్యాయవాదులకు పూర్తి సహకారం ఉంటుందని సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం ఆయన మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్‌పల్లి కోర్టుకు మొదటి అధికారిగా రావడం తనకి చాలా సంంతోషంగా ఉందని, కోర్టులో అన్ని రకాల సౌకర్యాల కల్పనకి సహకరిస్తానని అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విరివిగా న్యాయవిజ్ఞాన సదస్సుల్ని నిర్వహిద్దామని అన్నారు. పెండింగ్ కేసుల్ని పరిష్కరించడం కోసం న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ అబ్దుల్ హాఫీజ్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, కొండ ప్రవీణ్‌కుమార్, వడ్డేపల్లి శ్రీనివాస్, కుమారం శ్రీనివాస్, గడ్డం శంకర్‌రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, సోమ భూమేశ్వర్, రాంభూపాల్, మన్నె గంగాధర్, హరి భూషణ్, సురక్ష, స్రవంతి పాల్గొన్నారు.



# రెండు గ్రామాల్లో క్షయ నిర్ధారణ శిబిరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని డబ్బా, వర్షకొండ గ్రామాల్లో గురువారం క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. టీబి లక్షణాలు బరువు తగ్గడం, రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, ఆకలి మందగించడం, చెమటలతో జ్వరం రావడం, తెమడలో రక్తం పడటం ఈ లక్షణాలు ఉంటే టీబి పరీక్ష చేయించుకోవాలని అవగాహణ కల్పించారు. ఈ శిబిరంలో క్షయ లక్షణాలు ఉన్న వారి నుంచి తెమడ నమూనాలను సేకరించి కోరుట్ల ఆసుపత్రిలోని ట్రూ నాట్ మిషన్‌కి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్, జిల్లా టీబి కోఆర్డినేటర్ హరీష్ కట్ట, టీబి, సూపర్‌వైజర్ ఆంజనేయులు, పిహెచ్ఎంఒ హేమలత, సీహెచ్ఓ సుల్తానా, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కృపాకర్, ఏఎన్ఎం భవాని, సెకండ్ ఏఎన్ఎం రాజమణి, ఆశా కార్యకర్తలు జ్యోతి, రజిత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మన్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి ప్రారంభించారు. విండో పరిధిలో గల సర్వాపూర్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు తమ వరి ధాన్యాన్ని కేంద్రానికి తరలించి గ్రేడ్ ఏ రకంకు రూ. 2320, గ్రేడ్ బి రకంకు రూ. 2300 మద్ధతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి, ఆదిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్వపూర్, నాయకులు మిరియాల ఆనంద రెడ్డి, శంకర్, తాటిపాముల జగదీశ్వర్, విండో సీఈవో శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు పైపులైన్ లీకేజ్

**- జాతీయ ప్రధాన రహదారిపై వృధాగాపోతున్న నీరు**

మానకొండూర్, ప్రభాతవార్త :



కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన మానకొండూర్ మండల కేంద్రంలో పల్లెమీది బస్టాండ్ వద్ద పైపులైన్ లీకేజ్‌తో తాగునీరు వృధగా పోతున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాగునీరు పైపులు లీకేజీ కావడంతో జాతీయ ప్రధాన రహదారి పక్కన వృధాగా పోతున్నాయని త్రాగునీరు కలుషితమవుతుందన్నారు. అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గుంతల రోడ్డును మరమ్మత్తు చేయించిన మల్యాల ఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల క్రాస్ రోడ్డు నుండి బ్లాక్ చౌరస్తా వరకు పలు చోట్ల ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ గురువారం వాటిని మరమ్మత్తు చేయించారు. ఎన్నో రోజులుగా రోడ్లు దెబ్బతిని రాకపోకలకు వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నప్పటికి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో ఎస్ఐ నరేష్ కుమార్ గుంతలు పడ్డ చోట్ల మరమ్మత్తులు చేయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# యువత చెడు వ్యసనాలకు భానిసలు కావద్దు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి జ్ఞానోదయ పీజీ అండ్ డిగ్రీ కళాశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థుల తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు నిర్వహానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ డ్రగ్స్ ఎవరైనా కుటుంబ సభ్యులు గానీ స్నేహితుల్లో గానీ ఇతరత్రా తెలిసిన వ్యక్తులో గానీ మాదక ద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి తదితర దురాలవాట్లకు లోనైనా వారు ఉంటే పోలీస్ డయల్ నెంబర్‌కు వారికి తెలియజేయాలని వారి పేరు నెంబర్ గోప్యంగా ఉంచుతామని డ్రగ్స్ వాడుతున్న వారికి పోలీస్ కౌన్సిలింగ్ ద్వారా వారిని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచే విధంగా కౌన్సిలింగ్ ఇస్తామని మీ బాధ్యతగా వహించి విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు మాకు తెలియజేయాలని సూచించారు. తెలంగాణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం నా పాత్ర ప్రతి ఒక్క విద్యార్థులు వారి వారి అవగాహణతో ఈ వ్యాస రచన పోటీల్లో పాల్గొన రాయాలని ఇది యువతకు మార్గ దర్శకంగా ఉండాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై చిరంజీవికి కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోషన, అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఉద్యోగులకు గ్రాండ్ హెల్త్ చాలెంజ్ - ఎస్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రాండ్ హెల్త్ చాలెంజ్ – ఎస్‌ను మెట్‌పల్లి డిపో మేనేజర్ టి. దేవరాజ్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం దేవరాజ్ మాట్లాడుతూ ఇది వరకు ఎండి ఆదేశాల మేరకు సంస్థలో పని చేసే ప్రతి ఉద్యోగి హెల్త్ చెకప్ చేయడం జరిగిందని, అలాగే ఉద్యోగితో పాటు వారి జీవిత భాగస్వాములకు కూడా హెల్త్ చెప్ చేయాలనే ఎండి ఆదేశాలతో ఈ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ఉద్యోగులను మరియు వారి భాగస్వాములను ఉద్దేశించి ఆరోగ్యానికి సంబంధించిన తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత సందర్శించి, కార్యక్రమం వివరాలు అడిగి తెలుసుకున్నారు., ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన చిర్ర అభి (20) అనే యువకుడు గత ఆదివారం రాత్రి కొడిమ్యాల నుండి బైక్ పై ఇంటికి వస్తుండగా నాచుపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా మొదట జగిత్యాల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినప్పటికి వైద్య చికిత్స పొందుతూ అభి గురువారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# వీ వాంట్ జస్టిస్....

## - రోడ్డెక్కిన బెటాలియన్ పోలీసుల భార్యలు
## - అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త :

సివిల్, ఎఆర్ పోలీసుల విధానం ఎలా ఉందో బెటాలియన్ ఉద్యోగులకు కూడ అలాగే వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ వీ వాంట్ జస్టిస్ అంటూ బెటాలియన్ పోలీసుల భార్యలు రోడ్డెక్కిన ఘటన కలకలం రేపింది. ఒకే పోలీస్ విధానం ఉండాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 17వ బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. సివిల్, ఎఆర్ పోలీసులకు అనుసరిస్తున్న విధానాన్ని బెటాలియన్ పోలీసులకు వర్తింపజేయాలని నినాదాలు చేశారు. తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న పోలీస్ విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని బెటాలియన్ పోలీసుల భార్యలు, తల్లులు తరలి వచ్చి ఆందోళన నిర్వహించారు. బెటాలియన్ పోలీసులు లోపల కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేస్తున్నారని ఆందోళన చేశారు. పోలీసు విధులకు తమ భర్తలు చేస్తున్న పనికి సంబంధం లేదని



పలువురు బెటాలియన్ పోలీసులు భార్యలు తెలిపారు. ఆందోళన చేస్తున్న బెటాలియన్ పోలీసుల భార్యలను పోలీసులు అరెస్ట్ చేసి బెటాలియన్‌కు తరలించారు. అంబేద్కర్ చౌరస్తాలో బెటాలియన్ పోలీసుల భార్యలు వారి పిల్లలతో తరలివచ్చి ఆందోళన చేయడంతో ఏం జరుగుతుందో తెలియకుండ పోయింది. ఇంతలోనే పోలీసులు వచ్చి వారిని అక్కడి నుంచి బెటాలియన్‌కు తరలించారు.

# సుందరగిరి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

## విద్యార్థులకు మాతృ భాషతో బాటు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞాన్ని పెంచాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ జిల్లా ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి సీహెచ్‌వీఎస్ జనార్ధన్‌రావు గురువారం రోజున ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల యూనిఫారం, మధ్యాహ్న భోజనం, ఎస్ఏ1 పరీక్ష నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. టెడ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులను ఆంగ్లంలో వారి వారి స్థాయిలను పరిశీలించి లిజనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ వొకాబులరి, ప్రజెంటేషన్ వంటి ప్రాముఖ్యతల గురించి మోడల్ స్కూల్ ఇంగ్లీష్ పీజీటి గారు విద్యార్థులకు వివరించారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు తమకు తామే మాట్లాడటానికి తప్పనిసరిగా ప్రయత్నించాలని, ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యతను ఏ రాష్ట్రానికి వెళ్ళినా, ఏ దేశం వెళ్ళినా మాతృభాషతో బాటు మెరుగు పరుచుకున్నట్లు అయితే అన్ని విషయాలలో నిష్ణాతులుగా మారే అవకాశం ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయు లందరూ తాము దత్తత తీసుకున్న విద్యార్థులం దరూ తప్పనిసరిగా భాషా



నైపుణ్యాన్ని సాధిం చేలా చూడాలని, జంకు లేకుండా ఇంగ్లీష్ మాట్లాడే విధంగా ప్రోత్స హించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యా యురాలు వి పావని, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వను

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వనని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ అధికారులతో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ధాన్యం కోతలు అనే పదానికి తావు నివ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలుతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే విజయ రమణా రావు పేర్కొన్నారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో రుణ మాఫీ చేయని బిఆర్ఎస్ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏ మాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏ మాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడుతానని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ వారి 2వ అఖిల భారత పశుగణన తెలంగాణ వారి వాల్ పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ భూషణవేణ సురేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలయ్య తదితరులున్నారు.

# డిసెంబర్ వరకు వెయ్యి ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## - ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్‌పై రివ్యూ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలల ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్‌పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత సంవత్సరం నూతనంగా 324 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ చేయడం జరిగిందని, మరో 350 ఎకరాలలో ప్లాంటేషన్ చేయడానికి సన్నద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నాటికి పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు మొక్కల ప్లాంటేషన్‌పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డిడిలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డిడిలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్



సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిహెచ్ఎస్ఓ జగన్మోహన్‌రెడ్డి, ఎడిఎ కాంతారావు, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఉప్పుల గంగవ్వ, చిన్న నర్సవ్వకులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక్కొక్కరికి రూ.10వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగంటి నర్సింలు, ఉపాధ్యక్షులు రాగుల మహేందర్, జిల్లా నాయకులు తిరుపతిగౌడ్ చేతుల మీదుగా చెక్కులను వారికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండదండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరిగంటి రాజనర్సు, పార్టీ నాయకులు చింతల రవి, గౌరి శంకర్, లచ్చయ్య, గోపాలు, రాజశేఖర్, మల్లయ్య, చంద్రం, లింగం, నాగయ్య, సత్యం, రాజు, బాలకిషన్, దేవరాజు, మరాటి రాజశేఖర్, స్వామి, బుచ్చయ్య, రాములు, బాలయ్య, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కులగణనతో బీసీలకు సామాజిక న్యాయం

## -బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం చారిత్రాత్మకమని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. కులగణనతో బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. గురువారం గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఎఎంసీ డైరెక్టర్ అల్లె రాజుకు గ్రామస్తులు నిర్వహించిన సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో సమగ్ర కులగణనతో బీసీలకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగులేనప్పటికి రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెజార్టీ రైతులకు రుణమాఫీ చేయడం గొప్ప విషయమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డ్స్ మంజూరి ప్రకియ వారం రోజుల్లో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కష్టానికి ఫలితం సన్మాన గ్రహీత అల్లె రాజుకు దక్కిందన్నారు. రైతులకు గ్రామస్తులకు అందుబాటులో ఉండి మంచి సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రం, నారాయణ, లక్ష్మణ్, రాజయ్య, హన్మాండ్లు, బాల్‌రాజు, సత్యం, స్వామి, బాలమల్లు, రమేష్, లింగం, కనకయ్య, భరత్, నవీన్, దేవయ్య, భూపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్

కొనరావుపేట, ప్రభాతవార్త.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎస్ఐ కిరణ్ విద్యార్థులకు పోలీసు శాఖలో అమలవుతున్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్, బ్లూకోల్ట్స్, డయల్ 100, షీ టీం, భరోసా సెంటర్, గంజాయి కిట్ పని తీరు, పోలీసు శాఖలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# రైతును రాజును చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం

## కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో దోపిడి చేయవద్దు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రైతును రాజును చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముంజంపల్లి, కేల్లెడ, రంగపేట, వెల్ది, మద్దికుంట, పచ్చునూర్, ఊటూర్, వేగురుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో ఐకేపీ, సింగిల్‌విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి రైతులు మద్ధతు పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తరుగు పేరుతో రైతులవద్ద దోపిడి చేయవద్దని ఎమ్మెల్యే సూచించారు. పండించిన వరిధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి 500బోనస్ ఇస్తుందన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాలకు వేరువేరుగా విక్రయించాలన్నారు. వడ్ల నాణ్యత, తేమశాతం తాలు లేకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్ధతును పొందాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ రకానికి రూ.1320, బి గ్రేడ్ రకానికి 13చొప్పున ప్రభుత్వం మద్ధతు ధర కల్పిస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయిస్తే ఒక బ్యాగుకు 600గ్రాములు తరుగు తప్ప అదనంగా తరుగు పేరుతో దోపిడి చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని రైతులకు తెలిపారు. రైతులు దోపిడి చేస్తున్న నిర్వాహకులకు ప్రోత్సహించవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో వరి కొనుగోళ్లు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ఐకేపీ, సింగిల్‌విండోల ద్వారా వరిధాన్యం కొనుగోళ్లు సాగుతున్నాయన్నారు. ముందుగా ఈదులగట్టెపల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అంగిడి సాయికుమార్ బాలుడు మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అలాగే ఈదులగట్టెపల్లిలో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్వగ్రామంలో పచ్చునూర్‌లో మహిళలు పూలవర్షం కురిపిస్తూ, పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి, ఊటూరు సొసైటీ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల కొండాల్‌రెడ్డి, రామిడి తిరుపతి, గోపు రవీందర్‌రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, వాల అంజిత్‌రావు, గోపు శ్రీనివాస్‌రెడ్డి, రాపాక సుభాష్, కొండ్ర సురేష్, రాపాక రాజేశ్వర్, కనకం అశోక్, మడుపు ప్రేమ్‌కుమార్, మాడ తిరుపతిరెడ్డి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర శ్రీధర్‌గౌడ్, పడాల చక్రవర్తిగౌడ్, మండల సంపత్‌రెడ్డి, మండల మహిపాల్‌రెడ్డి, చర్లపల్లి నర్సయ్యగౌడ్, పైడిమల్ల తిరుపతిగౌడ్, పబ్బతి గోపాల్‌రెడ్డి, కందుల యుగందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రీధర్, కాల్వ ధనేందర్, గుడాల మహేందర్‌గౌడ్, గుజ్జ ప్రభాకర్, కనకం అశోక్, బొంగుని సునీల్‌గౌడ్, ఎడ్ల సతీష్, సీఈఓలు ఎడ్ల స్వామిరెడ్డి, పాకాల లక్ష్మారెడ్డి, ఏపీఎంలు నిరంజన్, సంతోష్, సీసీ మురళి, జ్యోతి మహిళ సంఘం అధ్యక్షురాలు, సొసైటీ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడండి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు జరపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



అన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్ల,గుల్లపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించడం జరిగింది.కొనుగోలు కేంద్రాల్లో సరిపడా ప్యాడి క్లీనింగ్ మిషన్స్ గన్ని బ్యాగులు టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అధికారులకు పలు సూచనలు చేశారు.రైతులకు ఇబ్బంది కలవకుండా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# భూసేకరణ కోసం చేస్తున్న సర్వేను వీలైనంత వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఎన్‌హెచ్-63 నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణ పనులను అధికారులు సమన్వయంతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.గురువారం రోజున బుగ్గారం మండలంలో జాతీయ రహదారుల అధారిటీ అధికారులు చేస్తున్న సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని రోడ్డు నిర్మాణంలో రైతులు,ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న భూమి,ఇండ్లు, కట్టడాలు, చెట్లు,బోర్లు, పైపులైన్లు,ఇతర నిర్మాణాలను పరిశీలించి,వాటికి చెల్లించాల్సిన నష్టపరిహారం అంచనా విలువల నివేదికలు తయారు చేయుటకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కలిసి చేయాలన్నారు.ఇప్పటి వరకు చేపట్టిన సర్వేలో భూములు కోల్పోతున్న వారు తెలిపిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కోవడం అనుసరించాల్సిన విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,సర్వే ,రెవెన్యూ ,ఫారెస్ట్, హార్టికల్చర్ ,సంబంధిత అధికారులు,తహశీల్దార్ మాజీద్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్,ఆర్ఐ బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 1న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బిసి కమీషన్ బృందం రాక

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు,సంఘాలు,ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 1న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు విచ్చేయనుందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి,రాజన్నసిరిసిల్ల ఉమ్మడి జిల్లాలకు సంబంధించి నవంబర్ 1న కరీంనగర్‌లోని కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు బిసి వెల్ఫేర్ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు.తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారురాతపూర్వక సమర్పణలు అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు.వారి అభ్యర్థనలను నిర్దేశిత నమూనాలో తెలుగు లేదా ఆంగ్ల భాషలో సెట్లలో ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం,మెటీరియల్,సాక్ష్యాలను,సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ,సమర్పణలు,అభ్యర్థనలు,సలహాలు,ఆక్షేపణలను కమీషన్‌కు నివేదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరు బేష్**

**గ్రామాల్లో విజిబుల్ పోసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అసాంఘీక కార్యకలాపాలను నివారించడానికి ప్రత్యేకంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరు బేష్‌గా ఉందని ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని సూచించారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ని సంప్రదించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కారు బ్లూకోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ పది నిమిషాల్లో చేరుకునే విధంగా పనిచేస్తున్నారని తెలిపారు.పోలీస్‌స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరు బేష్‌గా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేశారు.పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదే విధంగా ఫైల్స్,క్రమ పద్దతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డు రూం రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,బీర్‌పూర్ ఎస్సై కుమారస్వామి,సిబ్బంది పాల్గొన్నారు.



# హాస్టళ్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త:

హాస్టళ్ల నిర్వహణలో అధికారులు, సూపరింటెండెట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. గురువారం కరీంనగర్‌లోనేఽ బాలసదనం, సఖీసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ వసతి గృహాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలను అడిగితెలుసుకున్నారు. హాస్టల్‌లో పిల్లల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో ఉండేవారి అన్ని వివరాలను రికార్డు చేయాలని అన్నారు.ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వసతి గృహాల సూపరింటెండెంట్లు,వార్డెన్ల్, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుగృహంలోని శిశువుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బాలసదనం పాతభవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి త్వరిగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. హాస్టళ్లల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలనాక్నరు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టళ్లోకి రానివ్వోద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితంతమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :

ఫుట్‌బాల్ క్రీడ విశ్వ క్రీడని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ క్రీడలో విద్యార్థులు పాల్గొనడానికి ఆసక్తి చూపుతారని అల్ఫోర్స్



విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్‌జీయఫ్ అండర్14 ఫుడ్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన యాన్. నిశితల్, డి.సహస్రరెడ్డి, యం.డి. ముక్రామ్, హేమంత్‌లు ప్రతిభ కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్‌నగర్‌లో నిర్వహించబోయే ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్య కమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

## మంత్రి ఆదేశాలకు నెల రోజులకు పనులు మోక్షం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలోని ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు వరద నీటి సమస్యను తొలగించాలని గత సెప్టెంబర్ నెల 24వ తేదీన మంత్రి పొన్నం ప్రభాకర్ కాన్వాయిని ఆపి గ్రామస్తులు తమ గోడు వెళ్ళబోసుకున్న విషయం తెలిసిందే. సమస్యను చూసి చలించిన మంత్రి వెంటనే వర్షపు వరద నీరు ఒకే చోటు నిలిచి పోవడం వలన ఎదురయ్యే సమస్యను పరిశీలించి పరిష్కరించాలని, అందుకు అవసరమయ్యే కల్వర్టును కూడా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశం అమలు పరచటానికి సరిగ్గా నెల రోజుల అనంతరం కల్వర్టు పనులు గురువారం రోజున ఆరంభించారు. ఇట్టి కల్వర్టు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించే విధంగా ఎంపిడీఓ ఎండీ ఖాజామోయినుద్దీన్, తహశీల్దార్ ముద్దసాని రమేష్, పంచాయితీ కార్యదర్శి మంజుల, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిలు చొరవ తీసుకొని కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించడంలో తగిన శ్రద్ధ తీసుకుంటున్నారు. కల్వర్టు నిర్మాణ పనులు గురువారం రోజున ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు వరద నీరు ఒకే చోటున నిలిచి పోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడ్డామని, నేటి నుండి ఆ ఇబ్బందులు తొలగిపోతున్నాయని అంటున్నారు. మంత్రికి సుందరగిరి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు.



# పోలీస్ ఫ్లాగ్ డే

## పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై పోలీస్ శాఖ పనితీరు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు .విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన



పెంచుకోవాలని అన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్ అంటే ఏమిటి,అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది.దాని ఫంక్షన్నింగ్ ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించిన విషయాలు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి.పోలీస్‌శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్‌రికగ్నిషన్ సిస్టం,పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు.నేరాలు జరగకుండా నివారించడంలో ,నేరాన్ని త్వరగా ఛేదించడంలో సిసి కెమెరాలు ఏ విధంగా ఉపయోగపడుతాయి.మహిళలు విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటుయిన షీటీంలు భరోసా సెంటర్ ఏ విధంగా పనిచేస్తాయి.పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు వాటి పనితీరు,ఏ సందర్భాల్లో ఉపయోగపడుతాయి అని వివరించడం జరిగింది. బాంబు స్క్వాడ్స్ ఏ విధంగా బాంబులను నివృత్తి చేస్తుందని,సైబర్ నేరాల గురించి ఏ విదంగా అప్రమత్తంగా ఉండాలి,ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సైబర్ క్రైం గురైతే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు,డిఎస్పీ రఘుచందర్,ఆర్‌ఐలు కిరణ్‌కుమార్,రామకృష్ణ,వేణు,ఐటీ కోర్,డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్,రఫీక్‌ఖాన్,ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు,ఆర్‌ఎస్సైలు విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం వైకుంఠదామం,కంపోస్ట్ డంపింగ్ యార్డులను ఆర్డీవో శ్రీనివాస్‌తో కలిసి గురువారం కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించడం జరిగింది.పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించి పండ్లుపూల మొక్కలను పెంచాలని సూచించారు.డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని సూచించారు.తడి చెత్తతో వర్మి కంపోస్ట్ తయారు చేయించాలన్నారు.



కరీంనగర్ వార్త

# .జాతీయ సెమినార్ కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :

శాతవాహన విశ్వవిద్యాలయం, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 ఇండియా విజన్ ఫర్ డెవలప్మెంట్ అనే అంశంపై తేది 4,5 ఫిబ్రవరి 2025లో జరిగే రెండు రోఎజుల జాతీయ సెమినారుకు సంబంధించిన కరపత్రంను శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ కార్యాలయంలో ఉపకులపతి ప్రొ.యు.ఉమేష్ కుమార్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొ.సూరేపల్లి సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాఫర్ జరీ, డాక్టర్ కే. పద్మావతి, డాక్టర్ అబ్రహం బాకీ, డాక్టర్ ఉమేరా బేగం, డాక్టర్ నజీయుద్దీన్ మునావర్, విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :

ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ



ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్‌కి గురువారం నగర పార్టీ ప్రధాన కార్యదర్శి సరిల్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ళ రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం కాసారవు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి, తదితరులు ఉన్నారు.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :

ప్రభుత్వ మహిళ డిగ్రి కళాశాల స్వయం ప్రతిపత్తి హెల్త్‌క్లబ్ వారి అధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్‌పై ప్రొ॥ గీతారెడ్డి (ప్రతిమ హస్పిటల్) గారిచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దినిలో భాగంగా ప్రొ॥ గీతారెడ్డి మాట్లాడుతూ ఈ కాలంలో మహిళలు ఎక్కువగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కాబట్టి ముందు చూపుతో తనంతట తానుగా ఎగ్జామిన్ ఏలా చేసుకోవాలి, దానికి సంబంధించిన నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలో తెలియచేశారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రొ॥ డి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించిదినందుకు డా॥ గీతారెడ్డి, హెల్త్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మసూర్ సుల్తానా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యల సాధనలో ముందుంటూ

## -- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:

నిరుద్యోగుల ఉద్యోగుల పట్టభద్రుల ఉన్న సమస్యల సాధనలో తనను గెలిపిస్తే ముందు ఉంటానని కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని కాకతీయ, లోటస్ పాండ్, బిఎస్ఆర్, గౌతమి పాఠశాలలో ఆయన పట్టభద్రులతో మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలు ప్రజలను దోపిడి చేస్తుంటే ఉపాధీ కోసం పెట్టుకున్న బడ్జెట్ పాఠశాలల పరిరక్షణ కోసం పెట్టుకున్న బడ్జెట్ పాఠశాలల పరిరక్షణ కోసం శేఖర్ రావు అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. 2002 నుండి 2024 వరకు ట్రస్మా ఖమ్మంలో ఏర్పాటైన కాలం నుండి నేటి వరకు ప్రైవేట్ పాఠశాలల అనేక సమస్యలను ఆయన పరిష్కరించాడని అన్నారు. ప్రభుత్వ



మోదిత పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) తన సంపూర్ణ మద్ధతు ఆయనకే ప్రకటిస్తున్నట్లు ట్రస్మా నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు సంపత్ రావు, సుధాకర్ రావు, ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, కోమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కోటేశ్వర్ యాదవ్, ప్రసాద్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

## -- నాణ్యమైన టిఫిన్స్ ఏర్పాటు చేయాలి

## -- కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్

పాలకుర్తి, ప్రభాత వార్త:



కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఈ విషయంలో ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదని కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్ దదీచ్ అన్నారు. గురువారం ఆయన కంపెనీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ కోరిక మేరకు కంపెనీ ఏవిపి పరచ్చ పార్ధసారధి తో కలిసి క్యాంటీన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కౌశిక హరి క్యాంటీన్ లో ఉన్న అసౌకర్యాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. కంపెనీ శ్రేయస్సు కొరకు పనిచేస్తున్న కార్మికులకు ఉపయోగపడే క్యాంటీన్ ఆధునీకరించాలని ఆయన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్ దదీచ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అభయ్ దధీచ్ క్యాంటీన్ లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, నాణ్యమైన టిఫిన్స్, మంచీనీరుతో పాటు కూర్చోవడానికి సౌకర్యంగా ఉండే విధంగా ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని కంపెనీ హెచ్ఆర్ అధికారులను ఆదేశించారు. కార్మికుల శ్రేయస్సు విషయంలో ఎక్కడ కూడా రాజీపడేది లేదని వారి సంక్షేమం కొరకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. క్యాంటీన్ ఆధునీకరణ పెద్ద ఖర్చుతో కూడుకున్నదని కాదు కాబట్టి తక్షణం ఆధునీకరణ పనులు చేపట్టాలని ఆయన ఏవిపి పార్ధసారథికి సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ మేనెజర్ కర్ణకంటి సదానందంతో పాటు యూనియన్ నాయకులు హజరయ్యారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

## -- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాలకుర్తి, ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జయ్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పాఠశాలల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రం చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పారిశుద్ధ్యం పై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు, తదితర వాటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, బేస్‌లైన్ టెస్ట్ సమర్ధవంతంగా నిర్వహిస్తూ క్రమ పద్ధతిన విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులు సమర్ధవంతమైన టిఎల్ఎం లను వినియోగించాలని తెలిపారు. పుట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ సేవలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఓపి సమయాలు వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్‌సిడి సర్వే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషెంట్ లకి అందుతున్న సేవలు అడిగి తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి, లంబాడితండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు. వాతీర్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుల చొరవతో ముగిసిన పాఠశాల రోడ్డు వివాదం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే రహదారి వివాదం రాజకీయ నాయకుల జోక్యంతో ముగిసింది. పాఠశాలకు సిసి రోడ్డు లేకపోవడంతో ప్రతి వర్షాకాలం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణానికి ప్రభుత్వం 6లక్షల 50వేల రూపాయల నిధులు మంజూరు చేయగా, రోడ్డు మార్గంలో తమ వ్యవసాయ భూమి పోతుందని ఇదే గ్రామానికి చెందిన మహిళా రైతు రహదారి నిర్మాణాన్ని గురువారం అడ్డుకున్నారు. గ్రామ నాయకులు రోడ్డు నిర్మానంలో భూమికోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో సదరు మహిళా రైతుల ఆందోళన విరమించింది. ఇది ఇలా ఉండగా, పాఠశాలకు రోడ్డు నిర్మాణం కావాలని గ్రామస్తులు కూడా ఆందోళన చేపట్టగా వారు కూడా ఆందోళన విరమించారు. రెండు రోజుల నుంచి జరుగుతున్న వివాదం ఎట్టకేళకు ముగిసింది.




# నూతన తహశీల్దార్ కు సన్మానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల నూతన తహశీల్ధార్ గా నియామకమైన కాలే నారాయణ రెడ్డిని గురువారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి బాలమల్లు, మీ సేవ సుంచు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలి

## -- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ)ప్రభాత వార్త:

హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం అందించిన నివేషణ స్థలాల



సమస్యలను పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకోని సత్కరించారు. అనంతరం హుజురాబాద్ జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలకు సంబంధించి సిఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరు సాయికృష్ణ మాట్లాడుతూ.... గత 20 ఏళ్ళుగా హుజురాబాద్ లో పాత్రికేయులుగా కొనసాగుతున్న తమకు గత ప్రభుత్వం కేసీ క్యాంపులోఓ నివేశన స్థలాలను అందజేసిందని, దీనికి సంబంధించి నెలకొన్న కోర్టు సమస్యను ఈఎన్‌సి సర్టిఫికేట్ అందించేందుకు సిఎంతో మాట్లాడి పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షున్ని కోరినట్లు తెలిపారు. జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దీని పై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సిఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అడక్ కమిటి సభ్యులు పోతరాజు సంపత్, సభ్యులు తాటిపాముల దేవేందర్ లు ఉన్నారు.

### ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్...

హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను సిఎంతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రెస్‌క్లబ్ అకాడమీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన నివేశన స్థలాలపై స్పష్టమైన హామీ ఇచ్చారు. దీని పై స్పందించిన ఆయన కూడా దీపావళి అనంతరం సిఎం తో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయకృష్ణ, ప్రెస్ క్లబ్ సభ్యుడు పోతురాజు సంపత్ పాల్గొన్నారు.

# తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు చోటు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో పెద్దపల్లి జిల్లా వాసులు ఇద్దరికి చోటు లభించింది. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నగునూరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బండారి రాజ్‌కు మార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బైర శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లో జరిగిన మీ సేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం సందర్భంగా రాష్ట్ర కమిటీని నియమించి, రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ నిర్వహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈఎస్‌డికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కమిటీలో పెద్దపల్లి మీ సేవ నిర్వహకులు నగునూరి శ్రీనివాస్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఓదెల మండలంకు చెందిన బండారి రాజ్ కుమార్‌ను రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా నియమించడంతో కార్యవర్గంలో పెద్దపల్లి జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా మీ సేవ నిర్వహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్‌ను ఆయన నివాసంలో పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య గౌడ్ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేణి సురేష్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ తదితరులున్నారు.

# ట్విట్టర్‌లో కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ శాఖకు, సిఎంకు, కలెక్టర్‌కు ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం పారిశ్రామిక ప్రాంతం వద్ద గోదావరిలోకి ప్రవహిస్తున్న ప్రమాదకరమైన కలుషిత విషపు నీటిపై కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ శాఖకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు సామాజిక కార్యకర్తల మద్దెల దినేష్ ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేశారు. జీవనది గోదావరిలో వివిధ పరిశ్రమల వ్యర్థాల ద్వారా వస్తున్న రసాయనాలు కలిసి విషపూరితమైన నీరు చేరుకొని ప్రవహిస్తుందని, దీని వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యాల భారీన పడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అసలు ఉన్నారా... లేరా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఏళ్ల తరబడి కాలుష్య నియంత్రణ అధికారులకు అనేక సార్లు చెప్పనప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ నిర్లక్ష్యం చేయడం వారికి



అలవాటుగా మారిందిన ఆరోపించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



గేదెలు,ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా మందులను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు పశువైద్యాధికారి ఝున్సీ అన్నారు. గురువారం ఎలిగేడు మండలం నారాయణపల్లె గ్రామంలో 104 ఆవులు,గేదెలకు టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సర్జన్ శంకర్,గోపాలమిత్ర సమ్మయ్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల విద్యాధికారిగా పనిచేసిన వెనుగంటి కవతి ప్రస్తుత ఎంఈవో సరస్వతి మండలంలోని జెడ్పిహెచ్ఎస్,యుపిఎస్,పిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు,మండలంలోని వివిధ సంఘ బాధ్యులు అందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సరస్వతి, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మణ్,రవీందర్,రమేష్, రాగమయి, అనంతరెడ్డి,రాజయ్య,బుల్లయ్య,అశోక్ రాజ్,యోగింద్ర ప్రసాద్, కుమార స్వామి,ప్రదీప్,శ్రీధర్,పోతునూరి సునీత,అరుణ,రాజ్యలక్ష్మీ,ఎంఆర్సి స్టాప్ తిరుమల,సతీష్,ప్రియాంక,మధు,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినీలకు భగవద్గీత పుస్తకాల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



స్థానిక శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు ధర్మచార్యులు మంగలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం మానవులందరూ భగవద్గీత ద్వారా భక్తి భావంతో మెదలాలనే సదుద్దేశ్యంతో భగవద్గీతలో ఉన్న 18 అధ్యాయాలు, వాటి వివరణ పుస్తక అందించడం జరిగిందని అన్నారు. డిసెంబర్ 11న గీతాజయంతిని పురస్కరించుకొని గీతా జయంతికి నాటికి భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కువ మంది పిల్లలు పాల్గొనేలా ప్రోత్సహించేందుకు అందులో భాగంగానే పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# నేడు దీపావళి బోనస్ చెల్లింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో దీపావళి బోనస్ 93,750 రూపాయలు నేడు కార్మికులకు, ఉద్యోగులకు చెల్లించేందుకు యాజమాన్యం నిర్ణయించిందని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న దీపావళి పండుగ ఉన్నందున సింగరేణిలో కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి యాజామాన్యాన్ని కోరిన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు.

## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# జ్ఞాపక శక్తి పెంపొందించే ఆయుర్వేద ఔషదం పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




రోగ నిరోధక, జ్ఞాపక శక్తి పెంపొందించేందుకు గురువారం పట్టణంలోని స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయంలో త్రిదండి శ్రీమన్నారాయాన రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో స్వర్ణామృత ప్రాసన ఆయుర్వేద ఔషదం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి వికాస్ తరుపున సుల్తానాబాద్ శాఖ చీఫ్ కన్వీనర్ సాదుల సుగుణాకర్ స్వర్ణామృత మాత్రల పంపిణీ ప్రారంభించారు. చిన్న పిల్లలకు జీరో నుంచి 16 సంవత్సరాల లోపు వారికి ఈ స్వర్ణామృత ఔషద గుళికలను అందించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఔషద గుళికలను రెండు తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కో ఆర్డినేటర్లు గొట్టం రమేష్, పొదిల్ల రమేష్, ఎస్ఎన్‌సి వనజ, సునీత, తదితరులున్నారు.

# 18 మంది డిపెండెంట్లకు కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగుల 18 మంది డిపెండెంట్లకు జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ గురువారం కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను గురువారం అందజేశారు. ఇందులో 11 మంది పురుషులు, 7గురు మహిళలున్నట్లు జిఎం తెలిపారు. వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు, సిఎంఓఎఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, జిఎం ఆఫీస్ ప్రతినిధి రాజు, సంతోష్, ఇతర అధికారులున్నారు.

# రేపు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డీఎస్సీ 2024 ద్వారా నియామకం అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు రేపు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దపల్లి డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సర్వీస్ రూల్స్, ట్రెజరీ రూల్స్, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, తరగతి గది విద్యా బోధన మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్యక్రమానికి నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరు కావాలని, శిక్షణ కార్యక్రమం ఎన్టీపీసీ మిలినీయం బ్లాక్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు వేగవంతం చేయాలి

– కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి పట్టభద్రునికి చేరేలా కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే ఉద్యోగ నియామకాలను చెపట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పట్టభద్రులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. చొప్పదండి మండలంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునిలా పనిచేసి అధిక సంఖ్యలో ఓటరు నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అదిష్టానం తీసుకున్న నిర్ణయం మేరకు పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. నవంబర్ 6న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు చివరి తేది ఉన్నందున ప్రతి ఒక్కరూ అంకుటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పట్టభద్రులను తమ ఓటు నమోదుకు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు నిజానపురం చందు, మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, నాయకులు గుర్రం రాజేందర్ రెడ్డి, వల్లాల క్రిష్ణహరి, గుర్రం రమేష్గౌడ్, దూస కైలాసం, నెరుమట్ల మల్లేశం, నూనే చందు, యామ తిరుపతి, పాలూరి ప్రసాద్, చిలుక ఐలయ్య, కల్లెపల్లి కనుకయ్య, ఎలుగు రాజేందర్, ముద్దసాని రంగన్న, పెరుమండ్ల గంగయ్య గౌడ్, కనుమల్ల రాజశేఖర్, మునిగాల సుధాకర్ గౌడ్, గుంటి స్వరూప,పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.స్వప్నరాణి



**పెద్దపల్లి, ప్రభాతవార్త.** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కె.స్వప్నరాణి అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కె.స్వప్నరాణి మాట్లాడుతూ విద్యార్థులు న్యాయ శాస్త్రం పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని, ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకొని, తద్వారా వాటి భారీన పడకుండా ఉండాలని సూచించారు. న్యాయ సహాయం కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా న్యాయ సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది హనుమాన్ సింగ్ ఉన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా అబ్దుల్ బారీ

– ప్రధాన కార్యదర్శిగా తిరుపతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త.** పెద్దపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ బారీ, ప్రధాన కార్యదర్శిగా సోమిశెట్టి తిరుపతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బి.అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎండి.జహంగీర్, కోశాధికారిగా ఎండి.అఫ్జల్ ఎన్నికయ్యారు. ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహించిన నామినేషన్ ప్రక్రియలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవీకి ఒకరు చొప్పున బరిలో నిలవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ బారీ, తిరుపతిలు మాట్లాడుతూ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన ఎమ్మార్వోను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండల నూతన ఎమ్మార్వోగా నియామకమై చార్జ్ తీసుకున్న కాలే నారాయణ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య, బోయినిపల్లి మాజీ ఎంపిటిసి సాంబ లచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన సంహితను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణానికి చెందిన ముత్యాల మనోహర్‌రెడ్డి కూతురు సంహిత 1746 ర్యాంకు సాధించి కామినేని మెడికల్ కాలేజీలో ఉచిత యంబిబిఎస్ సీటు సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలవగా సంహితకు శుభాకాంక్షలు తెలిపి, అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకే మా నాన్న హత్య

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌లో ఇటీవల జరిగిన మారు గంగారెడ్డి హత్య ఘటనపై తన కూతురు శరణ్య స్పందించారు. రాజకీయం ఎదుగుదలను ఓర్వలేకనే తమ తండ్రి గంగారెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్య వెనుక కుట్ర కోణం దాగి ఉందని,దీని వెనుక ఎవరున్నారో బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసిన తమ తండ్రి బతికుంటే అక్రమార్కుల ఆటలు సాగవని ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.

# చొప్పదండి వార్త



## ఆయిల్ ఫామ్ సాగుతో అదిక దిగుబడి

– ఉద్యానావన శాఖ అధికారి సి.హెచ్. రోహిత్



**చొప్పదండి ప్రభాతవార్త:** రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అదికదిగుబడి పొందవచ్చని ఉద్యనవన శాఖ అధికారి సిహెచ్ రోహిత్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో రైతులకు అయిల్ ఫామ్ సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. అయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల రెండింతల ఆదాయం పెరుగుతుందని అన్నారు. అంతరపంటగా వరి తప్ప మరి ఏదైనా సాగు చేసుకోవచ్చని సూచించారు. ఎరువులు, పురుగుల మందులు దీని సాగుకు తక్కువ అవసరం ఉంటాయని అన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి పి. వంశీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు రైతులు తమ పంటలను సాగు చేసుకుంటే దిగుబడులను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు మాజీ ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, లోహ్యా కంపెని ప్రతినిధి భరత్, ఫీల్డ్ ఆఫీసర్ పి. వంశీకృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## చాకుంటలో పశువైద్య శిభిరం

చొప్పదండి ప్రభాతవార్త:




మండల పరిధిలోని చాకుంట గ్రామంలో క్రిబ్‌కో ఎరువుల కంపని ఆద్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరాన్ని నిర్వహించగా చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి క్రిబ్‌కో కంపెని స్టెట్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య ప్రారంభించారు. పలువురు రైతులు తమ పశువులను తీసుకుని వచ్చి వైద్య సదుపాయాలను పొందారు. ఈ కార్యక్రమంలో క్రిబ్‌కో జిల్లా మేనేజర్ ప్రేమ్‌తేజ్ నాయుడు, సహాకార సంఘ ముఖ్య కార్యనిర్వహాణాదికారి కల్లెం తిరుపతి రెడ్డి, డైరెక్టర్ లంబు రాజిరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణి

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డబ్ల్యూడి డబ్ల్యూఎస్ స్వచ్చంద సంస్థ ఆద్వర్యంలో సైకిళ్లను పంపిణి చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం, తొగరుమామిడికుంట నుండి పాఠశాలకు కాళినడకన వస్తున్న విద్యార్థులు ఎం. ఝాన్సీ, ఆర్. కృతికలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి సైకిళ్లను అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డబ్ల్యూడిడబ్ల్యూఎస్ స్వచ్చంద సంస్థ అందిస్తున్న సామాజిక సేవలు మరువలేనివనిఅన్నారు. నిరుపేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణి చేయడం హర్షనియమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, ఎస్. లక్ష్మమ్మ, కె. సమత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాడివేడిగా సాగిన చందుర్తి సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ప్రత్యేక సర్వసభ సమావేశం రసాభాసాగా సాగింది. బుధవారం చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అధ్యక్షతన ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమావేశంలో గత యాసంగి కొనుగోళ్ల సమస్యలపై అక్రమాలను నిలదీస్తూ డైరెక్టర్లు కన్నెర చేశారు. గత యాసంగి కొనుగోళ్ల వివరాలపై వాడివేడిగా చర్చ జరిగింది. గత యాసంగి ధాన్యం కొనుగోళ్ల అవకతవకలపై వివరాలు వెల్లడించిన తర్వాతే కొనుగోలు ప్రారంభించాలని డైరెక్టర్లు డిమాండ్ చేశారు. గత యాసంగిలో 1,57,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, ఖర్చులు రూ.14,11,250 చూపించగా, సుతిల్ల కొనుగోలుపై నర్సింగాపూర్ డైరెక్టర్ చింతపంటి రామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 38 క్వింటాళ్ల కొనుగోలుకు క్వింటాల్‌కు రూ.7700 చొప్పున రూ.2,92,600 అయితే రూ.4,86,000 ఖర్చులు చూపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ డైరెక్టర్ అంచే శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ సుమారు 5000 గన్ని సంచుల వివరాలు వెల్లడించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్గల్ గ్రామానికి రైతు దేవయ్య తన డబ్బులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు చేశారు. ఎరువుల బస్తాల అమ్మకాలు, సెంటర్ల నిర్వహణ వ్యయం ఖర్చులపై జోగాపూర్ డైరెక్టర్ నాగం శ్రీనివాస్ నిలదీశారు. మిల్లర్ల నుంచి అలాట్మెంట్ రాకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై డైరెక్టర్లు సిఈవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, సిఈఓ శ్రీ వర్ధన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మండలంలో పిచ్చకుక్కల స్వైర విహారం

**- శివంగలపల్లెలో నలుగురిపై దాడి**

**- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న మండల ప్రజలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఒంటరిగా వచ్చేవారిని, వాహనాలపై వెళ్లే వారిని వెంబడించి దాడి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఆడుకునేందుకు కూడా పిల్లలను తల్లిదండ్రులు బయటకు పంపని పరిస్థితి ఇక్కడ నెలకొంది. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ముందు కుక్కలు విద్యార్థిపై దాడికి పాల్పడ్డాయి. వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించిన స్వీపర్‌పై కూడా దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురి గాయాలు కాగా, ఇది ఇలా ఉండగా, మరుసటి రోజు గురువారం మండలంలోని శివంగలపల్లె గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి నలుగురిని గాయపరిచింది.గ్రామానికి చెందిన బెజ్జం ధర్మయ్యపై పిచ్చి కుక్క దాడి కాలిని గాయపరిచింది. అంతేగాకుండా గ్రామానికి చెందిన మరో ముగ్గురు వాణి, అంజి, శ్రీకాంత్‌లపై దాడి చేసి గాయపరచగా, వారిని కొనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.



పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ దాడి చేస్తున్న వరుస ఘటనలతో మండల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కుక్కల బెడద నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, దీంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వేములవాడ వార్త

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

చందుర్తి, ప్రభాతవార్త.



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల విధులు, ఎఫ్ఐఆర్ నమోదు, ఆయుధాల వినియోగం తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ విధులు, రిసెప్షన్ సిబ్బంది విధులు, కంప్యూటర్ గది, లాకప్ గది తదితర వాటిని విద్యార్థులకు చూపించారు.

## నిరుపేద ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన వాసం ప్రసాద్ అనే నిరుపేద ఆటో డ్రైవర్ అనారోగ్యంతో మృతి చెందగా, వాసం ప్రసాద్ కుటుంబానికి తన తోటి స్నేహితులు గురువారం 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రసాద్‌కు ఇద్దరు ఆడ పిల్లలు ఉండగా, నిరుపేద కుటుంబం కావడంతో ప్రసాద్ అంత్యక్రియలకు కనీసం డబ్బులు లేకపోవడంతోపాటు కుటుంబ పోషణ భారంగా మారడంతో స్నేహితులు 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ కుసుంబ జనార్ధన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజ.ఏశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులను గ్రామస్తులు అభినందించారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్‌దుకాణాలు ఎత్తివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకురాలు జవ్వాజి విమల డిమాండ్ చేశారు. కొనరావుపేటలో గురువారం ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళల సమావేశంలో మాట్లాడుతూ బెల్ట్‌షాపుల వల్ల మహిళలు, వారి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళల కోసం వడ్డీలేని రుణాలు అందించి, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పావలా వడ్డీ అమలు చేయాలని కోరారు. మహిళల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాల్లు పాల్గొన్నారు.



## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ విద్యార్థులకు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్, బ్లూకోల్ట్, డయల్ 100, షీ టీం, భరోసా సెంటర్, గంజాయి కిట్ పనితీరు, పోలీస్ శాఖలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పనితీరు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోతిపిల్లకు చికిత్స చేయించిన ఈవో వినోద్ రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

రాజన్న ఆలయ ప్రాంగణంలో కోతిపిల్ల ప్రమాదానికి గురై నడవలేని స్థితిని గమనించిన ఈవో కె. వినోద్ రెడ్డి వెంటనే గోశాలలో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లను పిలిపించి చికిత్స చేయించి మూగ జీవాల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.



## వార్త కథనానికి స్పందన

## శ్మశాన వాటిక మార్గంలో ఏర్పాటు చేసిన గేట్‌కు వేసిన తాళం తీయించిన ఎంపిడిఓ

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో శ్మశాన వాటికకు కొందరు రైతులు భూమి పరిహారం రాలేదని గేటు ఏర్పాటు చేసి తాళం వేశారు. శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో గేట్ ఏర్పాటు చేసి తాళం వేసిన కారణంగా శ్మశాన వాటికకు, అంతేగాకుండా ఆ మార్గంలో ఉన్న పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులు ఏర్పడుతుండటంతో దీనిపై వార్త దినపత్రికలో 'శ్మశాన వాటికకు దారేది' అనే శీర్షికన గురువారం వార్త కథనాన్ని ప్రచురించగా, ఎంపిడిఓ శ్రీ రామమూర్తి స్పందించారు. శుక్రవారం సదరు రైతులతో మాట్లాడి తాళం తీయించారు. దీంతో కథనాన్ని ప్రచురించి సమస్యను పరిష్కరించిన వార్త దినపత్రికకు రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ.కోటి 46లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 1కోటి 46లక్షల 16వేల 253 రూపాయలు వచ్చింది. ఆలయ హుండీ లెక్కింపును ఓపెన్ స్లాబ్‌లో గురువారం చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి, ఎసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఎస్‌పిఎఫ్, హోంగార్డు సిబ్బందితో ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు సందర్భంగా భద్రత ఏర్పాటు చేశారు. శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు పాల్గొని హుండీ లెక్కించారు. కాగా, స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం నగదు 1కోటి 46లక్షల 16వేల 253 రూపాయలు రాగా, బంగారం 211 గ్రాములు, వెండి 9 కిలోల 900 గ్రాములు సమకూరింది.



మంథని వార్త

## ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం పొందంటం భారతీయులకు గర్వకారణం

మంథని – ప్రభాతవార్త



ఐక్యరాజ్య సమితిలో బారతదేశం శాశ్వత సభ్యత్వం పొందటం భారతీయులందరు గర్వించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాశ్, పట్టణ అద్యక్షుడు సబ్బని సంతోష్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 65 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం రాకపోవటానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన ధోరణి వినిపించకపోవటమే కారణమన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కేవలం 10 సంవత్సరాల కాలంలో ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం భారతదేశానికి దక్కిందన్నారు. దీనికి ప్రధాని మోదీ దౌత్యమే కారణమన్నారు. ప్రపంచ దేశాలను దౌత్య సంబంధాలతో ఒప్పించి మెప్పించి శాశ్వత సభ్యత్వం తీసుకవచ్చిన ఘనత ప్రధాని మోదీది అన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు బాగుండాలని ఆకాంక్షించేది భారతదేశమని యావత్ ప్రపంచమే గ్రహించిందన్నారు. రానున్న రోజుల్లో యుద్దాలు రాకుండా మోదీ అన్ని రకాల చర్యలు తీసుకుంటారని అదేవిధంగా దేశం సూపర్ పవర్‌గా మారనున్నదన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు నాంపల్లి రమేష్, భోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్, చిలువేరి సతీష్‌కుమార్, లక్ష్మణ్, శంకర్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### - ముత్తారం ఎంపిడిఓ సురేష్ - జిల్లల్లపల్లి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



ముత్తారం, ప్రభాతవార్త.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ముత్తారం మండలం జిల్లల్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం రిజిస్టర్లను తనిఖీ చేసి, విద్యార్థుల సంఖ్యను, హాజరు శాతాన్ని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పోలీసు విధుల గురించి విద్యార్థులకు అవగాహన

### - పాల్గొన్న ఏసిపి మడత రమేష్

మంథని – ప్రభాతవార్త




పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం మంథని పోలీసుస్టేషన్ విద్యార్థులకు పోలీసుల విధుల గురించి అవగాహన కల్పించటానికి గాను ఓపెన్‌హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పోలీసుల విదులు వారు ఉపయోగించే ఆయుధాల గురించి వివరించారు. పోలీసుస్టేషన్‌లో ఉన్న వివిధ రకాల ఆయుధాలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పోలీసులు అమలు చేస్తున్న 100 డైల్ హ్యాక్, సైబర్‌క్రైం తో పాటు ఇతర విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ రాజు, ఎస్సై రమేశ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించండి

మంథని – ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అవసరమైన మేరకు స్థలం కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ గురువారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రస్తుతం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గతంలోనే రూ. 5లక్షల నిధులను మంజూరు చేశారని మంథనిలో 60శాతానికి పైగా ఉన్న బిసిలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గోదావరినదికి వెళ్లే దారిలో శ్రీపాదకాలని వద్ద స్థలంలో కొంత బిసిసి కమ్యూనిటీ హల్‌కు కేటాయించాలని ఆయన కోరారు. ఆయన వెంట బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్, వేణు తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్‌కు ఆర్టీసీ బస్సును నడిపించాలని డిఎంకు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్‌కు మంథని డిపో ఆర్టీసీ బస్సును నడిపించాలని డిఎం వి.శ్రవణ్ కుమార్, ఎఎం ఏజంల్‌కు ప్రిన్సిపల్ కేసరి సంతోష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం వినతి పత్రాన్ని అందజేసి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం మంథని నుంచి గాజులపల్లి మీదుగా ఉదయం 8.10 నిమిషాలకు, సాయంత్రం 4.15 నిమిషాలకు సమయానుగుణంగా ఆర్టీసీ బస్సును నడిపించాలని వారు కోరారు. దీనికి డిఎం, ఎఎంలు సానుకూలంగా స్పందించినట్లు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో పిజిటిలు శ్రీనివాస్, సునీత, పిడి స్వప్న తదితరులున్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో 301 మంది లబ్ధిదారులకు మంజూరైన 80,58,000 రూపాయల విలువజేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను, పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 115 మంది లబ్ధిదారులకు మంజూరైన 1,15,13,340 రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పెద్దపల్లి పట్టణంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సిఎంఆర్‌ఎఫ్ కింద తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకు 1800 మందికి పైగా చెక్కులను అందించడం జరిగిందని, అదేవిధంగా 500 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్‌ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోనే దరఖాస్తు చేసుకోవచ్చని, గత ప్రభుత్వం సిఎంఆర్‌ఎఫ్‌లో అవినీతి జరిగిందనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్ సిస్టంలో దరఖాస్తు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో తాను రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కటింగ్‌లేకుండా చేయడం జరుగుతుందని అన ఆనరు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70శాతం పైగా రైతులకు రుణ మాఫీ చేశామని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అంటేనే అబద్దాల పార్టీ అని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్‌కుమార్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సెలర్లు నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, పట్టణ కౌన్సెలరు , కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడిపల్లిలో ఇంటింటికి బిజెపి సభ్యత్వం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ బిజెపి నాయకులు సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సభ్యత్వం ఇంచార్జ్ ఆకుల రాజేందర్, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శులు రామిడి సురేందర్ రెడ్డి, పుల్లూరు ఈశ్వర్, పోలింగ్ బూత్ అధ్యక్షులు నాగపూరి విక్రం, ఎక్కడి శ్రీధర్, పి. రాజేష్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

### - ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త.



క్రమం తప్పకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ సూచించారు. ముత్తారం మండలంలోని హరిపురం గ్రామాన్ని గురువారం ఎంపిడిఓ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, ఎక్కడ కూడా చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా చెత్తను ఆరు బయట వేయకుండా గ్రామ పంచాయతీ చెత్త సేకరణ బండికి చెత్తను అందించాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

## త్రాగునీటి పైప్ లైన్ పనులు ప్రారంభించిన ప్రత్యేకాధికారి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బొంతు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె మీద పైప్ లైన్ కు జిల్లా పరిషత్ నుండి 3 లక్షలు నిధులు మంజూరు కాగా గురువారం మాజీ ఎంపిటిసి చదువు స్వరూప నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేకాధికారి డిప్యూటీ తహశీల్దార్ ఎండి. నిజాముద్దీన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... జడ్‌పి నుండి నిధులు మంజూరు చేయించిన ప్రస్తుత ఎమ్మెల్యే అప్పటి ప్రభుత్వ విప్ విప్ పాడి కౌశిక్ రెడ్డికి గ్రామస్తుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ తో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవి పోతుందని భయం

- బిఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొంటున్నాడు
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాటాలకు అర్థం లేదు
- మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీలో గెలిచి రాత్రికి రాత్రి సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి గాంధీ భవన్ మీటింగ్‌లో పాల్గొంటూ బిఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదు అనడం ఎంత వరకు సమంజసమని మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో గురువారం ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీడి యాతో మాట్లాడిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా మాటా ్లడుతూ బిఆర్ఎస్ భీఫాం మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిన్న మాట్లాడిన మాటలు చూస్తుంటే చాలా విడ్డూరంగా ఉంది. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీని విడిచి సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో అర్థరాత్రి కాంగ్రెస్ కండువా కప్పుకున్న రోజే కాంగ్రెస్ వ్యక్తి అయినాడు. బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లిపోయి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మళ్లీ నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటున్నాను అనడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వం తీసుకోకపోతే గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పెట్టిన సమావేశానికి ఎందుకు హాజరైనారని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌లో గెలిచిన సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లోకి వెళ్లాడని చిన్నపిల్లవాడి నుంచి పెద్ద వారిదాకా తెలుసని అన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో ఎమ్మెల్యే పదవి పోతుందని భయంతో ఎమ్మెల్యే ఈ విధంగా మాట్లాడుతున్నారన్నారు. హత్య రాజకీయాలు బిఆర్ఎస్‌పార్టీ చేయదని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కౌన్సిలర్ దేవేందర్ నాయక్, మాజీ ఎఎంసి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, మాజీ జెడ్పిటిసి మహేష్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌రావు, రూరల్ మండల సమ న్వయ కమిటీ సభ్యులు పడిగేల గంగారెడ్డి, ఆనంద్‌రావు, ఆసీప్, శ్రీనివాస్, గంగరాజాం, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ముత్తు, నాయకులు నక్క గంగాధర్, కొల్లూరి వేణు, చింతల గంగాదర్, ప్రణయ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు రుణ మాఫీ చేయమంటే... కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు

- హామీలు అమలు చేయలేకే హైడ్రా డ్రామా
- లక్ష్యానికి చేరువగా బిజెపి సభ్యత్వ నమోదు
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రైతు రుణ మాఫీ చేయమంటే... కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కౌన్సెల్ సభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు. ఖరీఫ్, రబీ రెండు సీజన్‌లు పూర్తయిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రూ.15వేల పంట పెట్టుబడి మాత్రం రైతులకు రాలేదని అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రుణ మాఫీ ఎంత మంది రైతులకు ఇచ్చారని నిలదీశారు. రేషన్ కార్డు లేదని, ఆదాయ పన్ను తదితర కారణాలు చెప్పి అనేక మంది రైతులకు రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టా పాసు పుస్తకం ఉన్న ప్రతీ రైతుకు సంపూర్ణ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ హామీలు నీటి మూటలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఇచ్చిన హామీలకే దిక్కులేదని ఎద్దేవ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పంటను ప్రైవేట్ దళారులకు అమ్ముకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. కొనుగోలు సెంటర్ల ప్రారంభం పేరుతో ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని, డబ్బులను రైతుల ఖాతాల్లో జమా చేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తారా లేదా అని సూటిగా ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు పల్లె సదానందం, పర్శ



సమ్మయ్య, ఠాకూర్ రాంసింగ్, శనిగరపు రమేష్, అక్కెపల్లి క్రాంతి, వెల్లంపల్లి శ్రీనివాస రావు, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, ఎండి. ఫహీం, మొలుగూరి రాజవీరు, జంగచక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, పుట్ట రవి, పెండ్యాల కుమార్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, కొమిరిశెట్టి రమేష , శాతరాజు నరేష్, మోర మనోహర్, భూషణవేన శ్రీనివాస్, బండ కరుణాకర్, ఠాకూర్ సతీష్ సింగ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తే తప్పక గుర్తింపు

### - గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్‌ను ఆయన నివాసంలో పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య గౌడ్ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేణి సురేష్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ తదితరులున్నారు.

## ఐక్య పోరాటాల ద్వారానే ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి

వీణవంక, ప్రభాత వార్త:



ఐక్య పోరాటాల ద్వారానే ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలోని భీరన్న ఆవరణలో జిల్లా హమాలీ సంఘం అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్ అధ్యక్షతన ప్రజా సంఘాల సమన్వయ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలపై పెనుభారాలు మోపుతూ, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతుందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదాత్తం చేస్తూ కార్మికుల చట్టాలను కాలరాస్తూ రైతాంగానికి నల్ల చట్టాలను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మర్రి రవీందర్, పోతరవేన రవి, జూనుతుల జనార్ధన్ రెడ్డి, కాల్వ సమ్మయ్య, మల్లయ్య, వెంకటేష్, శంకర్ తో పాటు పాల్గొన్నారు.

## నవంబర్ 6లోపు పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి

### -బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు నవంబర్ 6వ తేదిలోగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్, నిజాంబాద్, మెదక్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 2021 నాటికి లేదా అంతకుముందు పట్టభద్రులై ఉన్నవారు. వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. అప్లికేషన్‌తో పాటు ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికేట్ల జిరాక్స్ ప్రతులు బిసి సంక్షేమ సంఘం ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్‌లైన్‌లో ఎన్రోల్ చేసి ,సర్టిఫికేట్ల సబ్మిట్ చేస్తారని ముసిపట్ల లక్ష్మినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నాయకులు, ప్రతినిధులు, బిసి నాయకులు పాల్గొన్నారు.

## పత్తి నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మార్కెట్ యార్డ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, శ్రీరామ జిన్నింగ్ మిల్‌లో సిసిఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి నాణ్యత ప్రమాణాలు, తేమ శాతాన్ని గురువారం పరిశీలించారు. రైతులు పత్తిని మార్కెట్ యార్డ్‌కు లేదా సిసిఐ కొనుగోలు సెంటర్‌కు తీసుకు వచ్చే సమయంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటూ తేమ శాతం 8 నుంచి 12శాతం లోపు తీసుకు వస్తే సిసిఐ అధికారులు పత్తిని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఐ సెంటర్ ఇన్‌ఛార్జి, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, ఉన్నత శ్రేణి కార్యదర్శి, కార్యదర్శి గ్రేడ్ 2 ఉన్నారు.

## తమతో కలిసి పోవడంతో కార్మికుల్లో హర్షం

పాలకుర్తి, ప్రభాత వార్త:

స్థాయిని మరిచి తమతో కలిసి నవ్వుతూ తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్ దదీచ్ తీరుపట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కీలకమైన స్థానంలో ఉండి ఏసి కార్యాలయంలో కూర్చొని కేవలం విజ్ఞప్తులను తీసుకోని సంస్కృతిని చూసిన కార్మికులు అందుకు భిన్నంగా తమ మధ్యలో నిలబడి నవ్వుతూ అందరితో అప్యాయతంగా మాట్లాడుతూ అందరిని నవ్వించిన అభయ్ దదీచ్ అధికారి తీరుతో కార్మికుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. గురువారం యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి, కార్యిదర్శి శ్రీనివాస్, మాదాసు విజ్ఞప్తుల మేరకు పలు సమస్యల పట్ల ఆయన ప్రత్యక్షంగా స్పందించారు. అటు క్యాంటీన్ సందర్శించడం ఇటు కంపెనీ ముందు కార్మికులతో మమేకం అవడం పట్ల కార్మికులు తమకు మేలు జరుగుతుందని తమలో తాము చర్చించుకోవడం కనిపించింది. యూనియన్ నాయకులు కౌశిక హరి, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్ దదీజ్ సానుకూలత పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.



## రైతులకు అండగా కాంగ్రెస్ సర్కార్...

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి .

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా ఉంటారని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి ,నేదునూర్,లక్ష్మిదేవిపల్లి,వచ్చునూర్,రాంహనుమాన్‌నగర్,జూగుండ్ల గ్రామాల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికి కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని అన్నారు.రైతులు పండించిన వరి ధాన్యానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యాన్ని విక్రయించాలని అన్నారు.దళారులను నమ్మిమోసపోవద్దన్నారు,ఐకేపి,సింగిల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుటోళ్లు సాగుతున్నాయని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మామిడి అనిల్ కుమార్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు,రెడ్డిగాని రాజు,పింగిలి కృష్ణారెడ్డి ,ఉప్పులేటీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జెడ్పి కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జిల్లా ప్రజా పరిషత్ కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం రోజున సాయంత్రం కలెక్టరేట్ సమావేశ



మందిరంలో జెడ్పి కింద మంజూరైన పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరై పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు,ఇంకా ప్రారంభం కానీ అభివృద్ధి పనులున వెంటనే గ్రౌండ్ చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రాంట్స్‌లో మంజూరు చేసిన పనులలో ఏదైనా అనవసరపు పనులు ఉండే మండల స్థాయి సమావేశం నిర్వహించి ఆ పనిని మార్పులు చేసుకోవాలని,అందుబాటులోని నిధులను ఎక్కడా వృదా కాకుండా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి,మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు,జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కటింగ్ లేకుండా ధాన్యం కోనుగోలు చేస్తాం

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

*పెగడపల్లి అక్టోబర్ 24, ప్రభాతవార్త :*

ధాన్యం కటింగ్ లేకుండా కోనుగోలు చేస్తామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధే య్యం అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ల్యాగలమర్రి, రాంబద్రునిపల్లి, రాజారాంపల్లి, నామాపూర్, ఐత్‌పల్లి, మద్దులపల్లి గ్రామాలలో ఐకెపి అధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కోనుగోలు చేస్తామని, గత ప్రభుత్వాలు చేసిన తప్పులు చేయమని, కటింగ్ లేకుండా ధాన్యం కోనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ఎవరు మిల్లర్ల దగ్గరికి వెళ్లవలసిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరైనా ధాన్యం తుకాంలో కటింగ్ చేస్తే తనకు సమాచారం ఇవ వ్వలని వారిపై చర్యలు తీసుకుంటమన్నారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్న రకం ధాన్యానికి రూ. ఐదు వందల బోనస్ ప్రభుత్వం అందిస్తు ందన్నారు. రైతులను రాజులను చేసేందకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు కాసుగంటి రాజేంధర్ రావు, తాటిపర్తి శోభరాణి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు సంది మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవినాయక్, తడగొండ రాజు, తిరుపతి రెడ్డి, దీకొండ మహేంధర్, రమేష్, సుంకె దుర్గప్రసాద్, ఐకెపీ డిపీయం మల్లేశం, తహసీలద్దర్ రవీంధర్, ఆర్ఐ శ్రీనివాస్, ఎపీయం సమత, సీసీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

### -- ఏసిపి శ్రీనివాస్ జీ పిలుపు

### -- పోలీస్ స్టేషన్లలో రక్తదాన శిబిరాలు

### -- వందల సంఖ్యలో విద్యార్థుల హాజరు

### -- హుజురాబాద్ డివిజన్ లో పండుగ వాతావరణం

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్లలో ఘనంగా సంస్మరణ దినోత్సవాలు జరుపుకున్నారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో పెద్దఎత్తున ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఓపెన్ హౌస్ లో వివిధ రకాల గల ఆయుధాలను ప్రదర్శించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీస్ చట్టాలు, వాటిని వినియోగించే విధానం, ఎఫ్ఆర్ఐ నమోదు, కేసుల చేధన, నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర, వాటి ఉపయోగాలు, డాగ్, బాంబ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్, డివైస్ నిబంధనల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశేషంగా తరలివచ్చిన విద్యార్థులను, పోలీస్ సిబ్బందిని, స్వచ్ఛంధ కార్యకర్తలను, పట్టణ ప్రముఖులను ఉద్దేశించి ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ... ఈ సమాజంలో పోలీస్ లేని సమాజాన్ని కనురెప్పపాటు కాలం కూడా ఊహించలేమని ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. సమాజంలో పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణ ప్రథమ కర్తవ్యంగా పోలీసులు సేవలు అందిస్తున్నారని, ఆ క్రమంలోనే వారి ప్రాణాలను త్యాగం చేస్తున్నారని, ఆ అమరవీరుల త్యాగాలను మనం స్ఫూర్తిగా తీసుకోని నేటి యువతరం ముందుకు సాగాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. పోలీసులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు. సమాజంలో పోలీసులు కూడా ఒక పౌరులేనని, సమాజంలోని పౌరులందరూ యూనిఫాం లేని పోలీసులేనన్న విషయాన్ని గుర్తుఎరిగి మసులుకోవాలని ఏసిపి శ్రీనివాస్ జీ విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ప్రతి పౌరుడు సహకారం అందించాలన్న, పోలీసులు సమాజంలో ఒక వ్యక్తిగా ఉంటూ సమాజ రక్షణ కోసం తన బాధ్యతలను నిర్వర్తిస్తూన్నాడని ఆయన అన్నారు. పోలీసులు ఈ ఆధునిక సమాజంలో యువతరం అనేక రుగ్మతలకు, బలహీనతలకు, దురాలవాట్లకు గురై వారు చెడిపోకుండా ప్రతినిత్యం సామాజిక కార్యక్రమాలు చేపట్టడడం జరుగుతుందని అన్నారు. నేటి యువత మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి, పేకాట, గుట్కా, ఇతర దురాలవాట్లకు లోనవుతున్నారని, వాటి బారి నుండి కాపాడడం జరుగుతుందని అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి పోలీస్ విధులకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళల సంరక్షణ కోసం షీ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు రహదారులపై ఎన్నో రోడ్లు ప్రమాదాలు జరుగుతు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారని, రోడ్లు ప్రమాదాల సంఖ్య తగ్గలాంటే, ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం ఉపయోగించే తుపాకుల గురించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**-- మన రక్తం... మరోకరి ప్రాణాలను కాపాడుతుంది...**

**-- సిఐ వరంగంటి రవి...**

పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ వరంగంటి సిఐ రవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి పోలీసులతో పాటు పట్టణ యువకులు, గ్రామాల నుండి యువకులు పెద్ద సంఖ్యన హాజరయ్యారు. స్పందన స్వచ్ఛంధ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ సిఐ వరంగంటి రవి తాను స్వయంగా రెండు బాటిళ్ళ రక్తాన్ని దానం చేయగా యువత మరింత స్ఫూర్తితో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ... పోలీసుల త్యాగాలు మరువలేనివని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తమ వృత్తి నిబద్ధతను క్షణ క్షణం సామాజిక బాధ్యతగా స్వీకరిస్తూ విధులు నిర్వర్తిస్తూంటారని, అలాంటి సమయాల్లోనే ప్రజల మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కాపాడడంలో భాగంగా ప్రాణాలు కోల్పోతుంటారని, ఆ అమరవీరుల స్ఫూర్తిని మనం ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనందరి పై ఉందని సిఐ వరంగంటి రవి అన్నారు. ఈనెల 21న ప్రారంభం అయిన అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు 31 వరకు కొనసాగుతాయని ఆయన తెలిపారు. పోలీసులు ప్రజలలో ఒక భాగమేమన్న విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి అత్యంత ప్రాధన్యత ఇస్తుందని, అది మన అందరి స్ఫూర్తిదాయకమని అన్నారు. రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేసిన యువకులకు సిఐ వరంగంటి రవి కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ లో జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, షీ టీం సిఐ విజయ లక్ష్మి, సారేలాల్, ఏఎస్ఐ రాజేశ్వర్ రావు, సంపత్ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాలు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఒక పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.



## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజ్ టూ ఫేస్ వన్ పనులు వేగవంతం చేయాలి

**- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- వేములవాడ నియోజక వర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్ట్‌లపై సమావేశం**

**- సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజ్ టూ ఫేస్ వన్ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వేములవాడ నియోజక వర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్ట్‌లపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలోని ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రితో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో భాగంగా మల్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇటీవల బడ్జెట్‌లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు 325 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రుద్రంగి, నాగారం చెరువు కాల్వపై రైతుల సౌకర్యార్థం బ్రిడ్జీల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, కొనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువును రిజర్వాయర్‌గా మార్చే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు. స్టేజ్ టూ ఫేజ్ టూలో భాగంగా కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వలకు సంబంధించి భూసేకరణ వెంటనే చేపట్టి, కాలువ పనులను ప్రారంభించాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. మల్కాపేట రిజర్వాయర్ నుంచి ఎగువ మానేరు ప్యాకేజ్ 9 పనులను వేగవంతం చేయాలని, మల్కాపేట రిజర్వాయర్‌లో రైతులకు సరిపడా నీటిని నింపాలని పేర్కొన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సాగునీటి ప్రాజెక్ట్‌లను సందర్శించి పనుల్లో పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. కాగా, త్వరలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా వేములవాడ నియోజక వర్గంలోని పలు ప్రాజెక్ట్‌లను సందర్శిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## పేద, మధ్యతరగతి వారిని నాణ్యమైన వైద్య అందించేందుకు కృషి

**- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**

రాయికల్, ప్రభాతవార్త

పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వైద్యులు సాధారణ ప్రసవాల కోసం కృషి చేయాలని, ఓపీ, ఐపీ సేవలు కూడా బాగున్నాయని, ఆస్పత్రి సేవలు సంతృప్తికంగా ఉందన్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్, బెడ్ల సదుపాయం, మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనిమల్ కేర్ సెంటర్‌ను జగిత్యాలలో ప్రారంభమయ్యాయన్నారు. మండలంలోని కిష్టంపేట్ గ్రామంలోని శ్రీబొంబాయి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. ఘనంగా సన్మానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 317జీఓతో తమకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించి సీయం దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, వైస్ చైర్మెన్ రమాదేవి, డీటీహెచ్‌ఎస్ డాక్టర్ రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ శశికాంతారెడ్డి, రజిత, తహశీల్దార్ ఖయ్యూం, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డికి ఘనసన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :

కేయూ వీసీ ఆచార్య ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డిని ప్రభుత్వ పాలనా, మానవ వనరుల నిర్వహణ విభాగాధిపతి ప్రొ.పెద్దమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, విభాగం పరిశోధకులు పాల్గొన్నారు.

## కేయూ వీసీకి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్‌ఎస్‌వీ బృందం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :

కేయూ నూతన ఉపకులపతిగా నియమితులైన ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొ.ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హార్థికశుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వీసీని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ నాయకులు జెట్టి రాజేందర్, బైరపాక ప్రశాంత్, డా.పాలమాకుల కొమురయ్య, మాచర్ల శరత్‌చంద్ర, డా.ఆరూరి రంజిత్, కందికొండ తిరుపతి, గొల్లపల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్‌కుమార్, రత్నం అశోక్, రోహిత్, ధర్మరాజు పాల్గొన్నారు.

## కేయూలో ఈనెల 28న క్విజ్ పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :

2024 నేషనల్ సైన్స్ డే సందర్భంగా కేయూ క్యాంపస్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా ఈనెల 28వ తేదీ ఉదయం 10గంటల నుంచి 12గంటల మధ్య విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర విభాగ సెమినార్ హాల్ క్యాంటిటేటివ్ అప్టిట్యూడ్‌టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## వీసీని కలిసిన మందకృష్ణ మాదిగ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :

కేయూ నూతన వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డిని వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో గురువారం సాయంత్రం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా బొకే అందించి శాలువాతో నూతన వైస్‌ఛాన్సలరన ప్రతాప్‌రెడ్డిని సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత చేపపిల్లల పథకాన్ని సద్వినియోగం చేసుకున్న మత్స్యకారసంఘం

రాయపర్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త :

రాయపర్తి మండలంలోని రామచంద్ర చెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వారి చెరువులో చేప పిల్లలు వదిలారు. మత్స్యకారుల అధ్యక్షులు కొమురయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకార కుటుంబాలు బాగుచేయాలని ఉద్దేశంతో ఉచిత చేప పిల్లల పథకాన్ని మత్స్యకార సహకార సంఘాలకు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి చెవు యాకయ్య, సంఘం డైరెక్టర్లు ముద్రబోయిన వెంకన్న, పూస ప్రభాకర్, పూజారి సంతోష్, రాజసాగర్, సైన్యం సభ్యులు వెంకన్న, నాగరాజు ఎల్లేశం, శ్రీనివాసు, కుమారు భిక్షం, నర్సయ్య, ఉప్పలయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## హామిలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గూడూరు,అక్టోబర్24,ప్రభాతవార్త:

మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటిలను అమలు చేయడంలో విఫలమైందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ విమర్శించారు. గురువారం గూడూరు టిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపవాస దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ మోసపూరిత మాటలతో రోజులు గడుపుతున్న కాంగ్రెస్ పెద్దలు టిఆర్ఎస్ అధినేతలు కేసిఆర్, కేటిఆర్‌లను ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ఈ రోజు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 29ను అమలు చేయడం అత్యంత దారుణమని వెంటనే రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడడం మానుకొని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవుపలికారు. రైతు రుణమాఫి పూర్తిస్థాయిలో అమలు చేసి రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నా భూమినీ కబ్జా చేశారు, ఇప్పించండి

**-కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో బాధితుడు భిస్కొపాటి ఎల్లయ్య తనరడి భిస్కపాటి బాబు మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 242/ఏ(0 28) గుంటలు అలాగే 242/బీ సర్వే నెంబర్లు 1 ఎకరా రెండు గుంటల వ్యవసాయ భూమిని గత 50 సంవత్సరాల నుండి భీమారం ప్రాంతంలో ప్రభుత్వం ఈనామి భూమి మా తాతలు ఇచ్చిన భూమిని వారసత్వంగా ఉన్నప్పటికీ కొందరు కబ్జాదారులు అనగా 2005-2006లో 1 బచ్చు ఆనందం 2008-2009లో కొప్పుల అన్నపూర్ణ పేర్ల మీద పట్టను చూసిన యజమానులు ఒక్కసారి ఖంగుతిని విద్దూరంగా ఉందని ప్రభుత్వం ఇచ్చిన భూమిని వారి పేరు మీద పట్టా ఇవ్వడం ఎందని అధికారులను విన్నవించగా కలెక్టర్, ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారని, వీటి విషయంపై గ్రీవెన్స్‌లో ఆర్టిఐ ప్రకారం సంబంధించిన పత్రాలు తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లానని బాధితుడు భిస్కపాటి ఎల్లయ్య తెలిపారు. కబ్జాకు గురైన భూమిని తవ ుకు అప్పగించాలని, వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని ప్రబ త్వాన్ని జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు వారు పత్రిక ద్వారా తెలియజేశారు.

## ఆసుపత్రులను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

గూడూరు,అక్టోబర్24,ప్రభాతవార్త:

గూడూరులోని పిహెచ్సిని, మండలంలోని ఐడియాపురం పిహెచ్సిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబందించిన అంశాలపై సమీక్షించారు. పిహెచ్సిలో నిర్వహించిన సమావేశంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని పిహెచ్‌సిల పరిధిలోని గర్భిణీలు గూడూరు పిహెచ్‌సిలో ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, వైద్యాధికారులు వీరన్న, సుదీర్‌రెడ్డి, యమున, శ్రీకాంత్, మురళి, శివ, రాంబాబు, కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఫిసర్ రామకృష్ణ, సూపర్‌వైజర్లు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మాణానికి విరాళం

కేసముద్రం, అక్టోబర్24,ప్రభాతవార్త:

మండలంలోని ఇంటికన్నె గ్రామంలో కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మాణానికి మండలంలోని ధనసరి మాజీ సర్పంచ్, సింగిల్‌విండో చైర్మన్ దంపతులు కొండ్రెడ్డి శ్రీవాణి, రవీందర్‌రెడ్డిలు రూ.12,216/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మాణం జరుగుతున్నట్లు తెలుసుకొని తమ వంతు సాయంగా ఈ మొత్తాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్, వెంకటేష్, సందీప్, నరేష్ పాల్గొన్నారు.

## లేబర్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలి

కేసముద్రం,అక్టోబర్24,ప్రభాతవార్త:

పారిశ్రామిక ప్రాంతంగా ఉండి వేలాదిమంది కార్మికులకు కేంద్రంగా ఉన్న కేసముద్రంలో సహాయ లేబర్ అధికారి కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే సెంటర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. కేసముద్రానికి 35కిలోమీటర్ల దూరంలో తొర్రూరు లేబర్ కార్యాలయం ఉండడం కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేసముద్రంలో సహాయ లేబర్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.